
# నిజం చెప్తుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక



సూర్యాపేట | ఆదివారం | 04-10-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:204 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## ఉద్ధృతంగా వంశధార..

తీవ్ర వాయుగుండం ఉత్తరాంధ్రను వణికిస్తోంది. దీని ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాలకు శ్రీకాకుళం జిల్లా అతలాకుతలమవుతోంది. ముఖ్యంగా జీవనాడి అయిన వంశధార నదికి వరద పోటెత్తడంతో జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. ఆకస్మిక వరదల (ఫ్లాష్ ఫ్లడ్) ముప్పు పొంచి ఉన్నందున ముందుజాగ్రత్త చర్యగా జిల్లాలోని 10 మండలాల్లో ఉన్న అన్ని విద్యాసంస్థలకు ప్రభుత్వం శుక్రవారం సెలవు ప్రకటించింది.



### సోదరభావాన్ని పెంపొందించే సాంస్కృతిక ఉత్సవం

# ‘అలయ్ బలయ్’

## దత్తాత్రేయ కుమార్తె విజయలక్ష్మి ఆధ్వర్యంలో అలయ్ బలయ్

- నాంపల్లిలో అలయ్ బలయ్.. హాజరైన వెంకయ్య, కోమటిరెడ్డి, నాగార్జున, సుజనా చౌదరి
- హాజరైన తెలంగాణ గవర్నర్, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు
- అందరం కలిసి ఉండాలనేదే అలయ్ బలయ్ ఉద్దేశమన్న వెంకయ్యనాయుడు

**హైదరాబాద్,అక్టోబర్03,(నిజం చెప్తుతాం)**

నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ కుమార్తె విజయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన అలయ్ బలయ్ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ప్రతి సంవత్సరం దసరా పండుగ ముగిసిన మరుసటి రోజున ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. తెలంగాణ ఉద్యమం సమయంలో రాజకీయ నాయకుల మధ్య ఐక్యతను పెంపొందించే లక్ష్యంతో దత్తాత్రేయ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈరోజు అలయ్ బలయ్ కార్యక్రమానికి హాజరైన అతిథులకు దత్తాత్రేయ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, సుప్రీంకోర్టు రిటైర్డ్ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ, తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, బీజేపీ ఎంపీ డాక్టర్ కె. లక్ష్మణ్, సినీ నటులు నాగార్జున, బ్రహ్మానందం, ఏపీ ఎమ్మెల్యే సుజనా చౌదరి, సీపీఐ నేత నారాయణ, తెలంగాణ జన సమితి నేత ప్రొఫెసర్ కోదండరాం, మాజీ ఎంపీ, కాంగ్రెస్ నేత వి. హనుమంత రావు, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ తదితరులు ఈ వేడుకలో పాల్గొన్నారు.

### మోదీ వర్కింగ్ స్టైల్‌పై

# డచ్ టెక్ దిగ్గజం ప్రశంసలు



- ప్రధాని మోదీ పనితీరుపై డచ్ సెమీకండక్టర్ దిగ్గజం ఏఎస్ఎంఎల్ ప్రశంసలు
- ‘ఇంకా ఏం చేస్తే బాగుంటుందో చెప్పండి’ అని మోదీ అడిగారన్న కంపెనీ ఎగ్జిక్యూటివ్
- మోదీని కలవడం చాలా సులభం, యూరప్ నేతలను కలవడం కష్టమంటూ వ్యాఖ్య

**న్యూఢిల్లీ,అక్టోబర్03,(నిజం చెప్తుతాం)**

భారత ప్రధాని నరేంద్ర మోదీ పనితీరు, వ్యాపార అనుకూల వైఖరిపై ప్రపంచ ప్రఖ్యాత సెమీకండక్టర్ల తయారీ సంస్థ ఏఎస్ఎంఎల్ ప్రశంసల వర్షం కురిపించింది. పెట్టుబడుల విషయంలో ప్రధాని మోదీ చాలా చొరవ తీసుకుంటారని, కంపెనీల అభిప్రాయాలకు ఎంతో విలువ ఇస్తారని ఆ సంస్థ ఎగ్జిక్యూటివ్ ఫ్రాంక్ హీమ్స్‌కెర్క్ కొనియాడారు. బ్రస్సెల్స్‌లో జరిగిన ఓ వాణిజ్య సదస్సులో ఆయన మాట్లాడుతూ తమ కంపెనీ సీఈవో క్రిస్టోఫ్ ఫౌకేతో ప్రధాని మోదీ దాదాపు రెండు గంటల పాటు సమావేశమయ్యారని గుర్తుచేశారు. ఆ సమావేశంలో మోదీ కేవలం తాము చెప్పింది వినడమే కాకుండా, “మీరు చాలా స్నేహపూర్వకంగా మాట్లాడుతున్నారు. మేం ఇంకా మెరుగ్గా ఏం చేయాలో సూటిగా చెప్పండి”అని అడిగారని హీమ్స్‌కెర్క్ వెల్లడించారు. మోదీ నిక్కచ్చి వైఖరి తమను ఆకట్టుకుందని ఆయన తెలిపారు.



### భారత అమ్ములపొదిలో

# కొత్త అస్త్రం

- ‘ధ్వని’ పేరుతో హైపర్‌సోనిక్ క్షిపణి అభివృద్ధి చేస్తున్న భారత్
- ఈ ఏడాది చివరికల్లా పూర్తిస్థాయి పరీక్షలకు డీఆర్‌డీఓ సిద్ధం
- గంటకు 7 వేల కిలోమీటర్లకు పైగా వేగంతో ప్రయాణం

**న్యూఢిల్లీ,అక్టోబర్03,(నిజం చెప్తుతాం)**

భారత రక్షణ రంగంలో మరో సంచలనం రాబోతోంది. ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా పేరుగాంచిన బ్రహ్మోస్ క్షిపణిని మించిపోయే అత్యంత శక్తిమంతమైన ఆయుధాన్ని భారత్ సిద్ధం చేస్తోంది. ‘ధ్వని’ అనే పేరుతో దేశీయంగా అభివృద్ధి చేస్తున్న ఈ హైపర్‌సోనిక్ గ్లైడ్ వెహికల్ పరీక్షలను ఈ ఏడాది చివరి నాటికి పూర్తి చేసేందుకు రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఓ) వేగంగా అడుగులు వేస్తోంది.




### తిరుపతిలో

# బాంబు బెదిరింపు

- బాంబు బెదిరింపులతో పోలీసులు అప్రమత్తం
- తిరువళ్లూర్ కేంద్రంగా ఐఎస్ఐ, మాజీ ఎల్టీటీఈ మిలిటెంట్లు కుట్రగా మెయిల్ బెదిరింపులు

**అమరావతి,అక్టోబర్03,(నిజం చెప్తుతాం)**

తిరుపతి జిల్లాలో బాంబు బెదిరింపు మెయిల్స్ కలకలం రేగింది. తిరుమల తిరుపతి దేవస్థానంలో బాంబులు పేల్చబోతున్నారని ఈమెయిల్ బెదిరింపులు వచ్చాయని అధికారులు పేర్కొన్నారు. బాంబు బెదిరింపులతో పోలీసులు అప్రమత్తం అయ్యారు. పలు ప్రాంతాల్లో బాంబు నిర్వీర్య బృందాలు తనిఖీలు చేస్తున్నాయి. రెండు అనుమానాస్పద మెయిల్స్ తో పోలీసులు తనిఖీలు చేపట్టారు. తిరువళ్లూర్ కేంద్రంగా ఐఎస్ఐ, మాజీ ఎల్టీటీఈ మిలిటెంట్లు కుట్రగా మెయిల్ బెదిరింపులు వచ్చాయి.



### డ్రగ్స్ ముఠాలపై

# అమెరికా యుద్ధం

- ఉగ్రవాద సంస్థలుగా మాదకద్రవ్యాల ముఠాల గుర్తింపు
- కరేబియన్ సముద్రంలో మూడు పడవల ముంచివేత.. 17 మంది మృతి

**అక్టోబర్03,(నిజం చెప్తుతాం)**

మాదకద్రవ్యాల ముఠాలతో (డ్రగ్స్ కార్టెల్స్) తాము ఒక అంతర్జాతీయేతర సాయుధ సంఘర్షణలో ఉన్నామని అమెరికా సంచలన ప్రకటన చేసింది. ఈ మేరకు ట్రంప్ ప్రభుత్వం తమ దేశ కాంగ్రెస్‌కు అధికారికంగా తెలియజేసింది. డ్రగ్స్ ముఠాలను ఉగ్రవాద సంస్థలుగా పరిగణిస్తున్నామని, వాటిపై సైనిక చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేసింది. ఈ నిర్ణయం అమెరికాలోనూ, అంతర్జాతీయంగానూ తీవ్ర చర్చకు దారితీసింది.

### బీఎస్ఎన్ఎల్

# దూకుడు

- టాటాతో చేతులు కలిపిన ప్రభుత్వ రంగ సంస్థ బీఎస్ఎన్ఎల్
- దేశవ్యాప్తంగా ఇ-సిమ్ సేవలు ప్రారంభించేందుకు ఒప్పందం




ప్రభుత్వ రంగ టెలికాం సంస్థ భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ (బీఎస్ఎన్ఎల్) తన సేవలను ఆధునీకరించే దిశగా మరో కీలక అడుగు వేసింది. ఇకపై ఫిజికల్ సిమ్ కార్డులు లేకుండానే సేవలు పొందేందుకు వీలుగా ఇ-సిమ్ టెక్నాలజీని అందుబాటులోకి తీసుకురానుంది. ఇందుకోసం టాటా గ్రూప్‌కు చెందిన టాటా కమ్యూనికేషన్స్‌తో గురువారం ఒక కీలక భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు ప్రకటించింది




### శ్రీశైలం, నాగార్జున సాగర్‌కు

# జలకళ

- కృష్ణా నదికి భారీగా వరద.. పొంగిపొర్లుతున్న ప్రాజెక్టులు
- నిండుకుండలా మారిన శ్రీశైలం, నాగార్జున సాగర్ జలాశయాలు
- శ్రీశైలం ప్రాజెక్టు 10 గేట్లు ఎత్తి దిగువకు నీటి విడుదల

**అక్టోబర్03,(నిజం చెప్తుతాం)**

కృష్ణా నదికి వరద ప్రవాహం పోటెత్తడంతో తెలుగు రాష్ట్రాల్లోని కీలక ప్రాజెక్టులైన శ్రీశైలం, నాగార్జున సాగర్ జలాశయాలు నిండుకుండలా మారాయి. ఎగువ నుంచి వస్తున్న భారీ వరద కారణంగా రెండు ప్రాజెక్టుల గేట్లను అధికారులు ఎత్తివేసి, లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. దీంతో కృష్ణా నది పరీవాహక ప్రాంతాలు జలకళను సంతరించుకున్నాయి.



### తీరం దాటినా వీడని

# గండం

- ఒడిశాలోని గోపాల్‌పూర్ వద్ద తీరం దాటిన తీవ్ర వాయుగుండం
- ఉత్తరాంధ్రలోని మూడు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ
- తీరం వెంబడి గంటకు 75 కి.మీ వేగంతో గాలుల హెచ్చరిక

**అక్టోబర్03,(నిజం చెప్తుతాం)**

తీవ్ర వాయుగుండం ప్రభావంతో ఉత్తర కోస్తా ఆంధ్ర అప్రమత్తమైంది. శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విజయనగరం జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరిస్తూ, ఈ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. మరోవైపు, ఒడిశా రాష్ట్రంలో కురుస్తున్న వర్షాల కారణంగా శ్రీకాకుళం జిల్లాలోని ప్రధాన నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి.


WANTED

Ex service man required at yerkaram toll plaza( Anil Kumar Shukla) inter-est candidate at toll plaza mobile number

7080717627


# దశాబ్దాల నిరీక్షణకు తెర..

- దసరా పర్వదినాన ఉస్మానియా కొత్త భవన నిర్మాణ పనులు ప్రారంభం
- గోషామహల్ స్టేడియంలో లాంఛనంగా మొదలుపెట్టిన ఎంఈఐఎల్ సంస్థ
- 26 ఎకరాల్లో 2,000 పడకల సామర్థ్యంతో నిర్మాణం

**హైదరాబాద్,అక్టోబర్03 ,(నిజం చెప్తుతాం)**



దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న ఉస్మానియా ఆసుపత్రి నూతన భవన నిర్మాణ పనులు ఎట్టకేలకు పట్టాలెక్కాయి. దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని గురువారం గోషామహల్ స్టేడియంలో నిర్మాణ పనులను లాంఛనంగా ప్రారంభించారు. పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో చేపట్టిన ఈ ప్రాజెక్టు పనులు ఇకపై శరవేగంగా జరగనున్నాయి. ఈ సందర్భంగా నిర్మాణ బాధ్యతలు చేపట్టిన ఎంఈఐఎల్ సంస్థ డైరెక్టర్ కె. గోవర్ధన్ రెడ్డి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి పనులకు శ్రీకారం చుట్టారు.

# కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో గాంధీజీకి ఘన నివాళి

ఆలేరు అక్టోబర్ 3 (నిజం చెపుతాం) జాతిపిత మహాత్మా గాంధీ 156వ జయంతి సందర్భంగా ఆలేరు పట్టణ కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తా వద్ద ఆలేరు మండల కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో గాంధీ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల కన్వీనర్ గంగాధరి సుధీర్ కుమార్ మాట్లాడుతూ,మహాత్మా గాంధీ చూపిన సత్యం%-%అహింస మార్గాలు ప్రపంచానికే మార్గదర్శకం అని, ఆయన సిద్ధాంతాలు నేటికీ సమాజానికి అత్యవసరమని పేర్కొన్నారు. యువత గాంధీ ఆలోచనలను ఆచరణలో పెట్టి దేశ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అలాగే ఆయన చూపిన మార్గంలో నడిచే ప్రతి ఒక్కరూ సమాజంలో శాంతి, ఐక్యత నెలకొల్పగలరని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గంగాధరి పరమేశ్వర్, మండల సభ్యులు గంగాధరి మహేందర్,గంగదారి శ్రావణ్ కుమార్,శనిగరం హరీష్, సాయి



గూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు గంగాధరి పరమేష్,సాగర్,చందు తదితరులు పాల్గొని గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.

# ఐ.వి.ఎఫ్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు





**- జర్నలిస్టులకు నోట్ బుక్స్,పెన్నులు అందజేత.**

ఆలేరు అక్టోబర్ 3 (నిజం చెపుతాం)జాతిపిత మహాత్మా గాంధీ 156వ జయంతి సందర్భంగా ఆలేరు పట్టణంలో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు.రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్తా ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు సారాబు సంతోష్ కుమార్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీ చూపిన సత్యం%-%అహింస సిద్ధాంతాలు సమాజానికి శాశ్వత మార్గదర్శకాలు అని, నేటి యువత ఆయన ఆలోచనలను అనుసరించడం ద్వారా దేశ అభివృద్ధికి తోడ్పడగలరని పేర్కొన్నారు. గాంధీ గారి జీవన విధానం ప్రజలకు ప్రేరణగా నిలుస్తుందని అన్నారు.కార్యక్రమంలో భాగంగా ఐ.వి.ఎఫ్ ధార్మిక పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు డా.వంగపల్లి అంజయ్య స్వామి వారి కూతురు కొడితల శిరీష జ్ఞాపకార్థం రిపోర్టర్లకు మరియు పిల్లలకు నోట్‌బుక్స్, పెన్నులు,బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా గాంధీ ఆశయాలను పాటిస్తూ విద్య, సేవ,సమాజ హితమే నిజమైన నివాళి అని భావించామని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో సముద్రాల శ్రీనివాస్,సముద్రాల శ్రీధర్, సముద్రాల రవి,తోట ప్రశాంత్, చొల్లేటి నాగయ్య, సముద్రాల వెంకయ్య,బిల్డే సంతోష్, విశ్వనాథం,రాజయ్య తదితరులు పాల్గొని గాంధీ విగ్రహానికి పూలమాల వేసి తమ నివాళులు అర్పించారు.

# బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఊట్కూరి అశోక్‌కు ఆలేరు నేతల దసరా శుభాకాంక్షలు

ఆలేరు అక్టోబర్ 3 (నిజం చెపుతాం) దసరా పండుగ సందర్భంగా భారతీయ జనతా పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్ ను వారి స్వగ్రామం అయిన రాజాపేటలో ఆలేరు బీజేపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ బీజేపీ తత్వాలు ప్రజల్లో మరింత వ్యాప్తి చెందాలని,గ్రామీణ స్థాయిలోనూ పార్టీని బలపరచడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.దసరా పండుగ సమాజంలో ఐక్యత,సత్సంకల్పాలు పెంపొందించే పండుగ అని,అందరూ అఖండ భారతీయ భావనతో ముందుకు సాగాలని అన్నారు.నేతలు అశోక్ గౌడ్ గారిని ఘనంగా సన్మానించి,దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ,పార్టీ



బలోపేతం కోసం కలిసి కృషి చేస్తామని తెలిపారు.కలిసిన వారిలో ఆలేరు పట్టణ ప్రధాన కార్యదర్శి సుంకరి సృజన్ కుమార్ గౌడ్,జిల్లా అధికార ప్రతినిధి తునికి దశరథ,నాయకులు కళ్లెం రాజు గౌడ్,అయిలి సందీప్ గౌడ్ లు ఉన్నారు.

# గ్రూప్ 2 ఫలితాలలో ఉద్యోగం సాధించిన, శ్రీరామ్‌ని సన్మానించిన ఎమ్మెల్యే





రామగుండం అక్టోబర్ 3, (నిజం న్యూస్) పెద్దపల్లి జిల్లా,రామగుండ%శీ% మండలం గోదావరిఖని గంగా నగర్ కి చెందిన, కుడుతాల శ్రీరామ్ ఇటీవల ప్రకటించిన,గ్రూప్ 2 ఫలితాలలో..ఎక్సైజ్ సబ్ఇన్స్పెక్టర్ జాబ్ సాధించాడు.ఈ సందర్భముగా.. రామగుండం మండలం ఆరెకుల సంక్షేమ సంఘం ఆధ్వర్యములో..స్థానిక ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ చేతుల మీదుగా..శ్రీరామ్ ని ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ సందర్భముగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు ఐన వెంటనే, యువతకు జాబ్ లు ఇచ్చే కార్యక్రమం చేపట్టిందని,తద్వారా.. యువతకు ఉద్యోగాలు వచ్చాయని అన్నారు. అదేవిధముగా..గ్రూప్ 2 ఉద్యోగం సాధించిన, శ్రీరామ్ ని అభినందించారు.ఈ కార్యక్రమంలో..అరె కుల సంక్షేమ సంఘ%శీ% జిల్లా అధ్యక్షుడు,ఆదర్శందే సమ్మారావు,మండల అధ్యక్షుడు మోహన్ రావు,ప్రధాన కార్యదర్శి డ్యాగం చంద్రమోహన్, మరియు సంఘ సభ్యులు వీరన్న,రాజేశ్వర్ రావు,రవి,మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# గార్ల అంబేద్కర్ నగర్ సెన్ జాన్సన్ చర్చి నందు మూడో వార్షికోత్సవాలు

గార్ల, అక్టోబర్ 3, నిజం న్యూస్: - మండల కేంద్రంలోని గార్ల అంబేద్కర్ నగర్ బజార్ నందు,సెన్ జాన్సస్ చర్చి, గుడి నందు మూడవ, 3, సంవత్సర వార్షికోత్సవ సందర్భంగా, అక్టోబర్ 3, న పాస్టర్ రెఫరెండ్ బిసక్ చైర్మన్, ఆధ్వర్యంలో ప్రార్థన కార్యక్రమాలు జరిగినవి. వీరితోపాటు ఈ కార్యక్రమంలో, బి కే ఎన్ ఎస్ సంజీవయ్య జాన్సన్ పంతులు ఏసురత్నం జోష్ణ డానియల్, నవీన్, సంఘస్తులు, మరియు గ్రామ పెద్దలు, ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.



# బేగంపేట విమానాశ్రయంలో కేంద్రమంత్రికి ఘన స్వాగతం పలికిన బిజెపి నాయకులు

శేరిలింగంపల్లి, అక్టోబర్ 03 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ): - హైదరాబాద్‌లో జరుగుతున్న జీటో కనెక్ట్ %-% 2025 కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొనబోతున్న కేంద్ర రక్షణ శాఖ మంత్రి గౌరవనీయులు రాజ్‌నాథ్ సింగ్ కి శుక్రవారం బేగంపేట్ విమానాశ్రయంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామచంద్ర రావు, పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ , కొండ విశ్వేశ్వర్ రెడ్డి , మరియు ఇతర నాయకులతో కలిసి గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కి స్వాగత కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. బిజెపి పార్టీ చేపట్టే కార్యక్రమాలలో పాల్గొనడంతో పార్టీని మరింత ప్రజలలోకి తీసుకుపోవడానికి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.





# బాపనమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

నిజం చెపుతాం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి అక్టోబర్ 3 తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో కొవ్వూరి రామారెడ్డి సత్యవతి దంపతుల ఇంటి వద్ద విజయదశమి రోజున గడిబాపనమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది ఈ సందర్భంగా కొవ్వూరి సత్యవతి రామారెడ్డి దంపతులు మాట్లాడుతూ రామారెడ్డి తల్లిదండ్రులు కొవ్వూరి వెంకటరెడ్డి కమలావతి దంపతులు జీవన ఉపాధి నిమిత్తం మామిడాడ నుండి సీతపల్లి వెళ్లడం జరిగిందని అప్పుడు అక్కడ ఉన్న బాపనమ్మ తల్లిని తమ ఇంటి ఆడపడుచుగా కొలుచుకునేవారిని సుమారు పాతిక సంవత్సరాల క్రితం సత్యవతి దంపతులు సీతపల్లి సంబరం చేసుకోవడానికి వెళ్ళినప్పుడు అక్కడనుండి ఒక ఫోటో తెచ్చుకుని పూజించడం మొదలుపెట్టామని అప్పుడు గురువమ్మ మీద వాలి తనకి దేవి నవరాత్రులు తొమ్మిది రోజులు పూజలు చేయాలని తెలిపిందని అప్పటినుండి దసరాలో పూజలు చేయడం మొదలుపెట్టామని,ఉగాదికి ఐదు రోజులు సీతపల్లిలో తీర్థం జరిగినప్పుడు ఒకరోజు తమ ఇంటి వద్ద భజన కార్యక్రమం జరిపించుకుంటామని, తమ ఇంటి వద్ద వేప చెట్టు ఉండేదని,పిల్లలు లేనివారు అక్కడికి వచ్చి ఆ వేపచెట్టుకు ఉయ్యాల కడితే సంతానం కలిగేదని, పెళ్లి కాని వారు వచ్చి ముడుపు కడితే వివాహం జరిగేదని ఈ మహిమ వలన గ్రామంలోని భక్తులతో పాటు చుట్టుపక్కల ఉన్న గ్రామలలోని భక్తులు కూడా అమ్మవారిని అత్యంత భక్తిశ్రద్ధలతో కొలిచేవారని కాలక్రమమైన రోడ్డు పక్కన చెట్లు తొలగించే క్రమంలో వేప మొక్క తొలగించారని,అప్పుడు ఒక భవాని మీద అమ్మవారు వాలి అక్కడ గుడి కట్టాలని కోరిందని ఆ ప్రకారమే భక్తుల సహకారంతో గుడి కట్టించడం, విజయదశమి రోజున విగ్రహ ప్రతిష్ట భక్తుల సమక్షంలో జరిగిందని తెలియజేశారు.



# ఎస్ జి ఎఫ్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఐదుగురు పందలపాక విద్యార్థులు

నిజం చెపుతాం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి అక్టోబర్ 3 తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం పందలపాక శ్రీ పడాల పెద్ద పుల్లారెడ్డి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి ఎస్ జి ఎఫ్. క్రీడా పోటీలకు ఐదుగురు విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిర్ల శ్రీనివాసరెడ్డి తెలిపారు గత నెల 22న గొల్లల మామిడాడ లో జరిగిన బాల్ బ్యాడ్మింటన్ క్రీడ ఎంపికలలో అండర్ 19 బాలికల టీంకి పైన గీత రమ్యశ్రీ 24న కాకినాడ జిల్లా స్పోర్ట్స్ అథారిటీ గ్రౌండ్ నందు నిర్వహించిన అండర్-19 హ్యాండ్ బాల్ క్రీడలకు రాయి రూప , గొలుగూరి శ్రావ్య రెడ్డి, కోకో విభాగంలో వైరాల సుస్మిత,గొల్లవిల్లి క్రాంతి ఎంపికయ్యారని ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి తెలిపారు.అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పందలపాక ఉన్నత పాఠశాల నుండి ఐదుగురు విద్యార్థులు రాష్ట్రస్థాయి క్రీడ పోటీలకు ఎంపిక అభినందించదగ్గ విషయమని తెలిపారు ఈ సందర్భంగా




తర్ఫీదునిచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు యువ రాజారెడ్డి ని ఎంపికైన విద్యార్థులను అభినందించారు,కార్యక్రమంలో పాఠశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు కోనాల సత్తిరాజు,ఉపాధ్యాయ ప్రతినిధి కర్రి వీర్రెడ్డి,సీనియర్ ఉపాధ్యాయులు పిజిటి నాగబాబు,వీరభద్రరావు ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు విద్యార్థిని,విద్యార్థులు అభినందించారు

# అంబరాన్ని అంటిన దసరా సంబరాలు

**- కోలాహలంగా నవరాత్రి ఉత్సవాలు**
**- పోటెత్తిన భక్త జన కోటి**
**- అలరించిన శక్తి పటాలు**

మచిలీపట్నం, నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరో.కృష్ణా జిల్లా ప్రధాన కేంద్రం మచిలీపట్నంలో దసరా ఉత్సవాలు అంబరాన్ని అంటాయి.పదకొండు రోజులపాటు కోలాహలంగా నవరాత్రి ఉత్సవాలు జరిగాయి.వివిధ రకాల రూపాలలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు.ప్రతిరోజూ పండగే అన్నట్లు దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు నేత్రపర్వంగా జరిగాయి.చివరి రోజు విజయదశమి సందర్భంగా పట్టణంలో దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.వేకువ జామున నుంచే దేవాలయాలకు భక్తుల పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు.దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో ఆఖరి రోజు కావటంతో పట్టణ మంతా కోలాహలంగా కనిపించింది.దేవాలయాలు భక్తులతో సందడిగా కనిపించాయి.వివిధ రూపాలలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు.అమ్మవార్లకు వివిధ రకాల పుష్పాలతో చేసిన ప్రత్యేక అలంకరణలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.దేవాలయాల్లో అభిషేకాలు, అర్చనలు, కుంకుమ పూజలు, లలితా సహస్ర నామ పారాయణం,చండీ హోమం,తదితర పూజలు జరిగాయి.అమ్మవార్ల దర్శనార్థం భక్తులు పోటెత్తారు.స్థానిక కన్యకా పరమేశ్వరి ఆలయంలో శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారికి,పార్వతీ అమ్మవార్లకు ప్రత్యేక పూజలు జరిగాయి.దేవస్థానం అధ్యక్ష ,కార్యదర్శులు మామిడి మురళీ కృష్ణ, మోటమర్రి బాబా ప్రసాద్ లు కార్యక్రమాలను పర్యవేక్షించారు.అలాగే స్థానిక చిలకలపూడిలో వేంచేసియున్న శ్రీ పాండురంగ స్వామి వారి దేవస్థానం లో శ్రీ రుక్మిణీ అమ్మవారికి,శ్రీ సత్యభామ అమ్మవార్లకు విజయదశమి పురస్కరించుకొని కుంకుమ పూజలు చేశారు.దేవస్థానం ప్రధాన అర్చకులు టేకీ నరసింహం పూజా కార్యక్రమాలు నిర్వహించారు.అలాగే స్థానిక బలరాముని పేటలోని యతిరాజ భవనంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం లో విజయదశమి వేడుకలు నేత్రపర్వంగా జరిగాయి.అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.నిర్వాహకులు దొరడ్ల హేమప్రకాశ్ కార్యక్రమాలను పర్యవేక్షించారు.అదేవిధంగా స్థానిక ఈడేపల్లి లోని శ్రీ శక్తి గుడిలో అమ్మవారికి కుంకుమ పూజ,శ్రీ లలితా సహస్ర నామ పూజ లు నేత్రపర్వంగా చేశారు.పెద్దసంఖ్యలో



భక్తులు తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు.అలాగే స్థానిక హిందూ కళాశాలలో వేంచేసియున్న శ్రీ శారదాదేవి అమ్మవారి ఆలయం లో దసరా ఉత్సవాలు ఘనంగా జరిగాయి.విద్యార్థులచే అమ్మవారికి పూజలు చేయించారు.కళాశాల అధ్యాపకుడు మోచర్ల చెన్నకేశవ నేతృత్వంలో వేడుకలు కనుల పండువగా జరిగాయి.అదేవిధంగా పట్టణంలో పేరుగాంచిన శ్రీ రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం,శ్రీ రంగనాయక స్వామి వారి దేవస్థానం,బచ్చుపేటలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం,శ్రీ మహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానం,భాస్కర పురంలోని శ్రీ త్రిశక్తి పీఠం లో,తదితర దేవాలయాల్లో దసరా ముగింపు ఉత్సవాలు ఘనంగా ముగిసాయి.అదేవిధంగా దసరా పండుగ సందర్భంగా పట్టణంలో సంచరించిన శక్తిపతాలు చివరిరోజు స్థానిక కోనేరు సెంటర్ లో కోలాహలంగా సంచరించాయి.దాదాపు 70 శక్తి పటాలు సందడి చేశాయి.వీటిని తిలికించటానికి పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు.

# శాలివాహన సంఘం అధ్యక్షుడి గా మహేష్ ఎన్నిక

సోనాల అక్టోబర్ 03,(నిజం చెపుతాం) మండల కేంద్రంలో శాలివాహన సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన సిర్పూర్ మహేష్ ఘనంగా సన్మానించిన ఎసిసి విచార్ విభాగ్ అధ్యక్షుడు తుల అరుణ్ ఈ సందర్భంగా తుల అరుణ్ మాట్లాడుతూ శాలివాహన వెల్ఫేర్ ఫోరమ్ కు అన్ని విధాల సహాయ సహఖరాలు అందిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో. బాబూలాల్ గాజుల పోతున్న. కసిరిపోతన్న. జంగాల భోజన్న. చర్లపల్లి అనిల్. బత్తుల రమేష్. విజయ్ భాస్కర్ రెడ్డి. లోలపు పోశెట్టి, సోమన్న,అమృతరావ్ పటేల్ ,బశెట్టి సుదర్శన్,బలి రామ్ ,జ్ఞానేశ్వర్,కాకాజీ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఒడిశా నైనీ నుంచి తమిళనాడు జెన్ కో కు 2.88 మిలియన్ టన్నుల బొగ్గు సరఫరా..



రామగుండం అక్టోబర్ 3, (నిజం న్యూస్) సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ తో తమిళనాడు జెన్ కో ఎండీ ఎం.గోవిందరావు చర్చలు10 రోజుల్లో పూర్తి కానున్న ఇంధన సరఫరా ఒప్పందంనైనీ బొగ్గు కు మొదటి వినియోగదారుగా తమిళనాడు సింగరేణి భవన్, అక్టోబరు 3,2025సింగరేణి సంస్థ ప్రతిష్టాత్మకంగా.. చేపట్టిన ఒడిశా లోని నైనీ బొగ్గు బ్లాక్ నుంచి తమిళనాడు పవర్ జనరేషన్ కార్పొరేషన్ కు,బొగ్గును సరఫరా చేసేందుకు సర్వం సిద్ధమైంది.ఈ బ్లాక్ నుంచి ఏటా 2.88 మిలియన్ టన్నుల బొగ్గు సరఫరాకు తమిళనాడు జెన్ కో తో..సింగరేణి సంస్థ మరో 10 రోజుల్లో ఇంధన సరఫరా ఒప్పందం చేసుకోనుంది.ఈ మేరకు శుక్రవారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో తమిళనాడు పవర్ జనరేషన్ కార్పోరేషన్ ఎండీ ఎం.గోవిందరావు%%. సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ ను కలిసి,చర్చలు జరిపారు. తమిళనాడులోని తుత్తుకూడి జిల్లా ఉడింగిడిలో ఉన్న 1200 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ కోసం ప్రతీ ఏడాది 2.88 మిలియన్ టన్నుల జీ-11 బొగ్గు అవసరముందని తమిళనాడు జెన్ కో ఎండీ ఎం.గోవిందరావు పేర్కొన్నారు.సింగరేణి నుంచి ఈ బొగ్గును సరఫరా చేయాల్సిందిగా.. కోరారు.దీనిపై సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ స్పందిస్తూ..ఒడిశా లోని నైనీ బొగ్గు బ్లాక్ నుంచి ఉత్పత్తి ప్రారంభమైన నేపథ్యంలో రైలు,జల మార్గంలో సరఫరా చేసేందుకు సంసిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.ఈ మేరకు బొగ్గు సరఫరాకు ఏర్పాట్లు చేయాల్సిందిగా నైనీ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అదే సమయంలో తమిళనాడు జెన్ కో తో మరో 10 రోజుల్లో ఇంధన సరఫరా ఒప్పందం పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాల్సిందిగా బొగ్గు రవాణా, మార్కెటింగ్ శాఖ అధికారులకు స్పష్టం చేశారు.సింగరేణితో తమిళనాడు జెన్ కోకు ఉన్న దీర్ఘ కాలిక బంధాన్ని మరింత బల పరిచేందుకు ఈ ఒప్పందం దోహదపడుతుందని ఈ సందర్భంగా.. సీఎండీ ఎన్.బలరామ్, తమిళనాడు జెన్ కో ఎండీ ఎం.గోవిందరావు పేర్కొన్నారు.ఇప్పటికే సింగరేణి ద్వారా..తమిళనాడు లోని నార్త్ చెన్నై విద్యుత్ ప్లాంట్కు ప్రతీ ఏడాది1.75 మిలియన్ టన్నుల బొగ్గు సరఫరా జరుగుతోంది.తాజాగా ఒడిశాలోని నైనీ ప్రాజెక్టు నుంచి ఏడాదికి 2.88 మిలియన్ టన్నుల బొగ్గు సరఫరాకు,అంగీకారం కుదిరింది.ఈ నేపథ్యంలో నైనీ బొగ్గు కు మొదటి వినియోగదారుగా తమిళనాడు నిలవనుండటం విశేషం.ఈ సమావేశంలో.. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(కోల్ మూవ్మెంట్) బి.వెంకన్న,జీఎం( కో ఆర్డినేషన్, మార్కెటింగ్) టి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

# మత్స్యకారులకు మాట ఇచ్చి నిలబెట్టుకున్న బాపట్ల జిల్లా కలెక్టర్ వాసుదేవ వినోద్ కుమార్



బాపట్ల ( నిజం చెపుతాం ) : రొంపేరు కాల్వ ఈపురుపాలెం స్ట్రెయిట్ కట్ వద్ద ఏర్పడిన సమస్యపై కమిటీలోని సభ్యులైన అధికారులు పది రోజుల్లో నివేదిక ఇవ్వాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. రొంపేరు కాల్వ ఈపురుపాలెం స్ట్రెయిట్ కట్ సమస్యపై మత్స్యకారులు, అధికారులతో చీరాల ఆర్డీవో కార్యాలయంలో శుక్రవారం ఆయన సమావేశం నిర్వహించారు. కాల్వ జల సంధి వద్ద ఏర్పడిన సమస్యను పారదర్శకంగా పరిష్కరించుకుందామని కలెక్టర్ చెప్పారు. ప్రాణ, ఆస్తి నష్టం జరిగే అంశాలను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. ఆర్డీవోలు, మత్స్య శాఖ అధికారులు, పర్యావరణ నియంత్రణ బోర్డు అధికారులు, పోలీస్ అధికారులు సమన్వయంతో వివాదాస్పద ప్రాంతాన్ని పరిశీలించాలని సూచించారు.అత్యవసరమైన వాటిపై తక్షణమే అధికారులు స్పందించాలన్నారు. మత్స్యకారులకు ప్రాణ, ఆస్తి నష్టం సంభవించే పరిస్థితులుంటే అడ్డుగా ఉన్నవి తక్షణమే తొలగించాలన్నారు. ధర్నాలు, ఆందోళన కార్యక్రమాలతో ప్రజలను ఇబ్బందులకు గురి చేయడం మంచి పద్ధతి కాదన్నారు. మీ సమస్యలు ఏమైనా ఉంటే ఎప్పుడైనా, కలెక్టరేట్ కు రావచ్చని, నేరుగా కలెక్టర్ ను సంప్రదించవచ్చన్నారు.

# అందరు బాగుండాలి-అందులో మనం ఉండాలి




రామగుండం అక్టోబర్ 3, (నిజం న్యూస్) అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రాజునిస్సహాయ పిల్లలకు నిరంతరం అండగా ఉంటాం. ఆర్.ఎం.ఓ డాక్టర్ అప్పారావు దసరా సందర్భంగా.. ఆశ్రమ పిల్లలకు నూతన వస్త్రాలను అందించిన సౌజన్య దినేష్. ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ ఆధ్వర్యంలో..తబితా ఆశ్రమంలో ఘనంగా దసరా వేడుకలు. మద్దెల దినేష్.రామగుండం తబితా ఆశ్రమంలో..ఉన్న నిస్సహాయ పిల్లలతో ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ ఆధ్వర్యంలో దసరా పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగిందని,ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ తెలిపారు. గురువారం దసరా పండగ సందర్భంగా రామగుండం లోని, తబితా ఆశ్రమంలోని పిల్లలందరికీ సౌజన్య దినేష్ ఆధ్వర్యంలో.. నూతన వస్త్రాలు పంపిణి చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.ఆశ్రమంలో జరిగిన దసరా పండుగ వేడుకల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి అసిస్టెంట్ ప్రొఫెసర్ రాజు,ఆర్.ఎం.ఓ అప్పారావు లు పాల్గొన్నారని,వారి చేతుల మీదుగా నూతన వస్త్రాలు పిల్లలకు పంపిణి చేసిన అనంతరం వారు మాట్లాడుతూ.. ఆశ్రమం లోని పిల్లలు నిస్సహాయులై , తల్లిదండ్రులు లేని వారు ఈ ఆశ్రమంలో సేదతీరుతూ వారికి పండుగల నేపథ్యం లో కుటుంబ సభ్యుల మధ్యలో ఉండాల్సిన పిల్లలు నిస్సహాయులై, వివిధ కారణాలతో తల్లిదండ్రులను కోల్పోయి,దేవాలయం లాంటి భద్రత కలిగిన తబితా ఆశ్రమంలో సేదతీరుతున్న పిల్లల మధ్య దసరా పండుగ వేడుకలు జరుపుకోవడం ఎంతో శుభపరిణామమని వారు పేర్కొన్నారు.నేటి ఈ పిల్లలే రేపటి మేధావులని వారు కొనియాడారు.ఈ పారిశ్రామిక ప్రాంతంలోని ప్రజలు, కార్మికవర్గం,ఉన్నత వర్గాలు, వ్యాపారవర్గాలు, ప్రజాప్రతినిధులు, అధికారులు,మరియు వివిధ స్వచ్ఛంద సేవా సంస్థల నిర్వాహకులు ఆశ్రమం లోని పిల్లలకు అండగా నిలవాలని, ఈ పిల్లల అభివృద్ధికై అన్ని రకాల సహాయ సహకారాలు మా వైపు నుంచి కూడా ఉంటాయని వారు పేర్కొన్నారు. అనంతరం పిల్లలకు అన్నదానం చేసి, పండ్లు,స్వీట్లు,కూల్ డ్రింక్స్ వారి చేతుల మీదుగా పంపిణి చేశారు.ఇంకా ఈ కార్యక్రమంలో ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ నాయకులు మారుపల్లి నవీన్,అన్వర్, పానుగంటి (డప్పు) రవి, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తొడుపునూరి రమేష్ కుమార్,ఏఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎంఏ.గౌస్ తో పాటు,ఆశ్రమ నిర్వాహకులు వీరేందర్ నాయక్, విమల లు పాల్గొన్నారు.

# మాజీ సైనికుడు గంపాల వెంకట సుబ్బారెడ్డి రోడ్డు ప్రమాదంలో అకాల మరణం బాధాకరం



రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు బాపట్ల మండలం నందిరాజు తోట గ్రామంలో నేషనల్ హై వే 216 పై గురువారం రాత్రి అనగా 02 అక్టోబర్ 2025 వ తేదీన జరిగిన రోడ్డు ప్రమాదంలో స్వర్గస్తుడు అవ్వటం చాలా బాధాకరం అని మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు అన్నారు. బాపట్ల మాజీ సైనికులతో కలిసి స్వర్గీయ వెంకట సుబ్బారెడ్డి పార్థీవ దేహం పై మువ్వన్నెల జెండా ను కప్పి పూలమాలలు తో ను మరియు రీత్ మరియు పూలమాలలు తో ఘనమైన నివాళులు అర్పించారు. మాజీ సైనికుడు వెంకట సుబ్బా రెడ్డి కి జరిగిన రోడ్డు ప్రమాదం గురించి తెలుసుకున్న వెంటనే రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర హుటాహుటిన ప్రమాద స్థలికి చేరుకొని వెంకట సుబ్బా రెడ్డి పార్థీవ దేహానికి జరగవలసిన తంతు గురించి ప్రభుత్వ వైద్యశాల వైద్యులతో ను మరియు బాపట్ల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు తోను, సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు తోను చర్చించారు. బాపట్ల రూరల్ సి ఐ మరియు ఎస్ ఐ లు, ఆక్సిడెంట్ కు కారణమైన వాహనంతో పాటు డ్రైవర్ ను అదుపులోకి తీసుకున్నట్లు తెలియ జేసి, అన్ని విషయాలను కూలంకుషంగా విచారించి వీలైనంత త్వరగా పోస్టు మార్టం కు సహకరించినందుకు బాపట్ల పోలీసు వారికి రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర ధన్యవాదాలు తెలిపారు. స్వర్గస్తుడైన మాజీ సైనికుడు గంపాల వెంకట సుబ్బారెడ్డి కి భార్య అరుణ, కుమార్తె షాలినీ, మరియు కుమారుడు తరుణ్ రెడ్డి ఉన్నట్లు తాండ్ర సాంబశివరావు తెలిపారు. మాజీ సైనికుడు గంపాల వెంకట సుబ్బారెడ్డి రోడ్డు ప్రమాదంలో అకాల మరణం బాధాకరం.... తాండ్ర సాంబశివరావుబాపట్ల (నిజం చెపుతాం)బాపట్ల మండలం నందిరాజు తోట గ్రామంలో నేషనల్ హై వే 216 పై గురువారం రాత్రి అనగా 02 అక్టోబర్ 2025 వ తేదీన జరిగిన రోడ్డు ప్రమాదంలో స్వర్గస్తుడు అవ్వటం చాలా బాధాకరం అని మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు అన్నారు. బాపట్ల మాజీ సైనికులతో కలిసి స్వర్గీయ వెంకట సుబ్బారెడ్డి పార్థీవ దేహం పై మువ్వన్నెల జెండా ను కప్పి, రీత్ మరియు పూలమాలలు తో ఘనమైన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్ రెడ్డి, ఉమ్మడి గుంటూరు జిల్లా కో ఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు మరియు రాష్ట్ర కమిటి గౌరవ సలహాదారులు సుంకర శేషగిరిరావు, బాపట్ల అసోసియేషన్ ఉపాధ్యక్షులు చలికొండ వెంకట కృష్ణా రావు, జనరల్ సెక్రటరీ షేక్ మొహినుద్దీన్, జాయింట్ సెక్రటరీ పీటా సారధి, కోశాధికారి పువ్వాడ యల్లమంద, చందోల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ దావూద్, బాపట్ల జిల్లా అసోసియేషన్ ఉపాధ్యక్షులు మహమ్మద్ ఆయుబ్, సీనియర్ మాజీ సైనికులు కె ఆంజనేయులు, ఎస్బిఐ స్వాములు, వూరిబండి సాంబశివరావు, షేక్ అల్లావుద్దీన్, షేక్ ఖలీల్, తాడివాక రుక్మధర రావు, పసుపులేటి ప్రసాద్, బక్కా రామకృష్ణా రెడ్డి, రాయపూడి శ్రీనివాసరావు, ఆశోధి రామకృష్ణా రెడ్డి, బాల వెంకట కృష్ణా రెడ్డి, పిట్టు సింగారెడ్డి, అట్లా శివ కేశవ రెడ్డి, కోమట్ల ఈశ్వర రెడ్డి, దోమా శివా రెడ్డి, మరకా నాగేశ్వర రావు, నలాడి దాసు మొదలగు వారు పాల్గొన్నారు.

## అబ్దుల్ కలాం ఫౌండేషన్ కర్లపాలెం ద్వారా ప్రతి శుక్రవారం సేవలు



బాపట్ల( నిజం చెపుతాం )అబ్దుల్ కలాం ఫౌండేషన్ కర్లపాలెం ద్వారా ప్రతి శుక్రవారం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఫౌండేషన్ ప్రెసిడెంట్ ,గ్రామ ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష తెలిపారు.కర్లపాలెం అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాత కర్లపాలెంలోని ఒక నిరు పేద మహిళకు 10 కేజీలు బియ్యం అందజేశారు.ఈ సందర్భంగా పఠాన్ అహ్మద్ బాష మాట్లాడుతూ పేదలకు ప్రతి శుక్రవారం బియ్యం ,నిత్యావసర సరుకులు ,దుప్పట్లు ,అనారోగ్యంగాఉన్న వారికి ఆర్థిక చేయూత అందించడం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మోహిద్దీన్ బేగ్ ,షేక్ జాన్ సైదా,మాజీ కో ఆప్షన్ సభ్యులు షేక్ బాష,షేక్ ఇబ్రహీం, హబీబ్,బహదూర్ బాష తదితరులు పాల్గొన్నారు

# డస్ట్ బిన్ బకెట్లు పంపిణీ



నిజం న్యూస్ గూడెం కొత్త వీధి మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా అక్టోబర్ 3 గూడెం కొత్త వీధి మండలం లక్కవరపు పేట పంచాయితీ లో కే.కోడిసింగి గ్రామంలో ఈరోజు కూటమి బిజెపి నాయకుడు బోండ్ల చిరంజీవి మరియు లక్కవరపు పేట జనసేన పంచాయతీ అధ్యక్షుడు మచ్చల కళ్యాణ్ చక్రవర్తి ఆధ్వరంలో కే.కోడిసింగి గ్రామస్తులకు డస్ట్ బిన్ బకెట్లు పంపిణీ చేయడం జరిగింది

# వంచుల పంచాయితీలో ఆది కర్మయోగి అనే కార్యక్రమ నిర్వహణ



జం న్యూస్ గూడెం కొత్త వీధి మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా అక్టోబర్ 3. గూడెం కొత్త వీధి మండలంలోని వంచుల పంచాయతీ చెందిన అడగరపల్లి అనే గ్రామంలో ఆది కర్మయోగి అభియాన్ సేవ కేంద్రం అనే కార్యక్రమం జరపడం జరిగినది ఈ కార్యక్రమం లో సర్పంచ్ వనపల కాసులమ్మ మరియు తెదేపా మండల అధ్యక్షులు పొత్తూరు కొండలరావు జనసేన నాయకులు కూడా మధు కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది

# రైతులకు సబ్సిడీపై పరికరాలు

### - సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ అనే పథకం ద్వారా




– నిజం న్యూస్ అల్లూరి జిల్లా గూడెం కొత్త వీధి అక్టోబర్ 3 గూడెం కొత్త వీధి మండల కేంద్రంలో మండల కేంద్రంలో సూపర్ జి ఎస్ సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామ సభ ఏర్పాటు చేయటం జరిగింది. ఈ పథకం లో బాగంగా వ్యవసాయ పరికరాల పై జి ఎస్ టి బారి తగ్గింపు అయ్యాయని తెలిపారు .అనగా ట్రాక్టర్ కు (12%-5%), వ్యవసాయ యంత్ర పరికరాలపై 7% తగ్గింపు, బయో పెస్టిసైడ్స్ 7%, డ్రోన్స్ పై 13%, టార్పాలిన్లు 7%, తగ్గిందని అలాగే బిందు, తుంపర్ల సేద్యం పై 7% వరకు జి ఎస్ టి తగ్గిందనీ వివరించారు. అలాగే వివిధ పంటలకు బిందు సేద్యం పై ప్రయోజనాల కోసం రైతులకు వివరించటం జరిగిందనీ. అదే విధంగా ర్యాలీ కూడా ఏర్పాటు చేయటం జరిగిందని మండల వ్యవసాయ అధికారి డి . గిరిబాబు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి రమణ బాబు, ఏ.సీ.టి.ఓ గోవింద రావు, ఏ పి ఓ, పంచాయతీ కార్యదర్శి, ఎం పి టి సి లు ,కూటమి సభ్యులు,వైస్ సర్పంచ్, పీసా కమిటీ సభ్యులు, రైతుసేవ కేంద్ర సిబ్బంది మరియు వివిధ గ్రామం రైతులు పాల్గొన్నారు.

# చెట్టుకు పట్టం కడుతున్న ఉద్యానం



కాకినాడ, అక్టోబర్ 3 (నిజం ప్రతినిధి): మనిషి మనుగడకు ప్రాణవాయువు నిచ్చేది చెట్టు. అందుకే ఈ ఉద్యానంలోని చెట్లకు 'నా చెట్టు నా శ్వాస' అన్న నినాదాన్ని అతికించారు. ఆకులు పూర్తిగా రాలిపోయి మోడుగా మిగిలిపోయినా కుంగిపోకుండా తదుపరి సీజన్‌లో చిగురించే 'చెట్టు మన ఆదర్శం' అన్న బోర్డు చూపరులను ఆలోచింపజేస్తుంది. కడుపు నింపే కూడులోను, ఆశ్రయమిచ్చే గూడులోను, బట్టలోను, కట్టెలోను మనిషికి బ్రతుకుతెరువు నిచ్చే 'చెట్టు అంతరాత్మ' ప్రబోధాన్ని ఒక చెట్టు ఆవిష్కరించింది. ఆసుపత్రిలో బ్రతకడం కంటే, చెట్టు నీడలో మరణించడం మంచిదని, అందుకయినా చెట్టును బ్రతికించాలని పార్క్ సందర్శకులకు సూచిస్తుంది. మండే ఎండను ఓర్చుకుంటూ మనకు నీడనిస్తూ, సేదతీర్చే చెట్టు అమ్మలాంటిదన్న సందేశం మరో చెట్టు మీద కనబడుతుంది. చెట్టు లేకపోతే మనం లేమని, మనం లేకపోయినా చెట్లు ఉంటాయని, పక్షుల కిలకిలలకు, ఆరోగ్యానికి, ఆహ్లాదానికి ఆకుపచ్చని చెట్లు మెట్లుగా ఉంటాయని మరో చెట్టు సందేశమిస్తుంది. సామాజిక స్పృహను, పర్యావరణ పరిరక్షణకు అద్దం పడుతున్న నినాదాలతో డీమార్ట్ పక్కనగల ఉద్యానం సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంటున్నది. మొక్కల పెంపకాన్ని ప్రోత్సహిస్తూ పర్యావరణాన్ని పరిరక్షించాలన్న లక్ష్యంతో ఈ సందేశాలను ప్రచారం చేస్తున్నట్లు శ్రీవిద్యా కోలనీ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, విశ్రాంత అధ్యాపకులు డాక్టర్ గొడవర్తి సత్యమూర్తి తెలిపారు.

# స్వామీజీ సెక్స్ స్కామ్‌లో కీలక మలుపు..

విద్యార్థినులపై లైంగిక వేధింపుల ఆరోపణలతో అరెస్టయిన స్వయం ప్రకటిత స్వామీజీ చైతన్యానంద సరస్వతి అలియాస్ పార్థసారథి కేసులో ఢిల్లీ పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు. స్వామీజీకి నేరుగా సహకరించారన్న ఆరోపణలపై అతడి ముగ్గురు అత్యంత సన్నిహితురాళ్లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అరెస్టయిన వారిలో శ్రీ శారదా ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియన్ మేనేజ్‌మెంట్-రీసెర్చ్‌కు చెందిన అసోసియేట్ డీన్ శ్వేతా శర్మ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ భావనా కపిల్, సీనియర్ ఫ్యాకల్టీ కాజల్ ఉన్నారు.ఈ ముగ్గురూ పార్థసారథి ఆదేశాల మేరకే నడుచుకున్నట్లు విచారణలో అంగీకరించారని పోలీసు వర్గాలు తెలిపాయి. క్రమశిక్షణ, సమయపాలన పేరుతో విద్యార్థినులపై తీవ్రమైన ఒత్తిడి తెచ్చి, స్వామీజీకి అనుకూలంగా మార్చేందుకు ప్రయత్నించారని వెల్లడించాయి. అంతేకాకుండా, బాధితులు ఫిర్యాదు చేయకుండా బెదిరించడం

# నాటు తుపాకీ ప్రమాదవశాతు పేలి వ్యక్తి విషమం

కాకినాడ, అక్టోబర్ 3 (నిజం ప్రతినిధి): చిన్న గార్లపాడు, గంగవరం మండలం కి చెందిన 31 సంవత్సరాల ఒక వ్యక్తి కి 25 సెప్టెంబర్ నాడు ,కోతులను బెదిరించే నాటు తుపాకీ ప్రమాదవశాతు పేలి, బుల్లెట్ అతని ఎడమ వైపు ఛాతీ నుండి ఊపిరితిత్తి లోనీకి చొచ్చుకుపోయింది , తక్షణమే సమీపాన ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కి తరలించగా అక్కడ ప్రథమ చికిత్స చేసి, రోగి ప్రాణాపాయ స్థితీలో ఉన్నందున మెరుగైన చికిత్స కొరకు వెంటనే కాకినాడ పెద్ద ఆసుపత్రి కి తరలించారు. ఆరోజు రాత్రి 8 గంటల సమయంలో కాకినాడ



ఆసుపత్రి కి రాగా, తక్షణమే రోగిని పరీక్షించిన వైద్యులు డా కిరణ్, డా రవి కిరణ్, డా నరేష్ తో కూడిన వైద్య బృందం,వెంటనే శాస్త్ర చికిత్స చేసి బుల్లెట్ తియ్యడం జరిగింది. ఆ తరువాత పేషెంట్ ను ఐసీయూ కి తరలించి, మెరుగైన వైద్యం అందించడం జరిగింది. ప్రస్తుతం అతను పూర్తిగా కోలుకొని ప్రాణాపాయ స్థితి నుంచి బయటపడటం జరిగింది. రోగి ప్రాణాలు కాపాడిన వైద్య బృందానికి జిజిహచ్ సూపరింటెండెంట్ డా లావణ్య కుమారీ గారు మరియు ప్రిన్సిపల్ డా విష్ణు వర్ధన్ గారు అభినందించారు .

# వైభవంగా దుర్గామాత శోభాయాత్ర..

### -దుర్గామాత విగ్రహం ముందు మహిళల కోలాటం.

బయ్యారం:అక్టోబర్. 03.(నిజం చెపుతాం)బయ్యారం మండల కేంద్రంలోనీ, కోదండరామ దేవాలయంలో దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తొమ్మిది రోజుల పాటు పూజలందుకున్న దుర్గాదేవిని భక్తులు శుక్రవారం సంప్రదాయంగా బద్దంగా గంగా ఒడికి సాగనంపారు.మండల కేంద్రంలో నిర్వహించిన శోభయాత్రలో ప్రత్యేక డీజే పాటలు,యువతీ యువకులు ఆటపాటలు,కోలాటాలతో ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ డాక్టర్ కృష్ణారెడ్డి,సెక్రటరీ వెంకటేశ్వరావు,మల్లయ్య,ఆలయ ఇంచార్జ్ పేద్దినేని వెంకటేశ్వరావు,వైఎస్ రెడ్డి,తిరుపతి రావు,మాధవరావు,రాజగోపాల్ రెడ్డి,గోపి,దినేష్,వెంకటనారాయణ,కత్తి రమేష్,తదితరులు పాల్గొన్నారు.



# ఎన్ఆర్జీఎస్ నిధులతో చేపట్టిన పనులపై ప్రత్యేక దృష్టి సకాలంలో పూర్తి చేయాలి

### -జిల్లా కలెక్టర్ షణ్మోహన్.



కాకినాడ, అక్టోబర్ 3 (నిజం ప్రతినిధి):జిల్లాలో ఎన్ఆర్జీఎస్ నిధులతో చేపట్టిన పనులపై ప్రత్యేక దృష్టి సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం కాకినాడ కలెక్టరేట్ లో పిఠాపురం నియోజకవర్గ పరిధిలో జరుగుతున్న పనులపై జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. పిఠాపురం ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ అధికారులు, డ్వామా, పంచాయతీరాజ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. సీసీ రోడ్లు, డ్రైన్లు, మినీ గోకులాలు, నీటి కుంటలు, కాంపౌండ్ వాల్ ఇతర పనుల పురోగతి, పని దినాల సంఖ్య వంటి అంశాలపై ఆయన అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ.. పిఠాపురం, గొల్లప్రోలు, యు.కొత్తపల్లి మండలాల పరిధిలో జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టిన సీసీ రోడ్లు, డ్రైన్లు, మినీ గోకులాలు, నీటి కుంటలు, కాంపౌండ్ వాల్ ఇతర పనులు చేపట్టడం జరిగిందన్నారు. అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి ఈ పనులన్నిటిని సకాలంలో పూర్తి చేయాలన్నారు. మండలాల వారిగా నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా అధికారులు పనులలో పురోగతి కనపరచాలన్నారు. పనులు పూర్తి చేసి బిల్లులు అప్లోడ్ చేయని వాటి వివరాలు నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఖరీఫ్ సీజన్ పూర్తయిన వెంటనే కాలుగులకు పూడిక తీత, వీడ్ రిమువర్ పనులు చేపట్టేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలని ఆయన తెలిపారు. డ్వామా, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు, పాడా అధికారులు సమన్వయంతో పనిచేసి లక్ష్యానికి అనుగుణంగా వర్కులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. సమావేశంలో ఇన్చార్జి పాడా పీడీ పీ.వేణుగోపాలరావు, ఏపీడీ వసంత మాధవి, పంచాయతీరాజ్ ఎస్ఈ ఎవీఎస్.శ్రీనివాసు, డ్వామా ఏవో, పిఠాపురం గొల్లప్రోలు యూ.కొత్తపల్లి మండలాల ఎంపీడీవోలు ఇతర ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శిల్పరామం లో సాంస్కృతిక కార్యక్రమాలు సారీస్ అఫ్ ఇండియా మేళా





మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 3 ( నిజం చెబుతాం )ఉప్పల్ మినీ శిల్పారామం లో సారీస్ అఫ్ ఇండియా మేళ సందర్భాంగా నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం డాక్టర్ జ్యోతి శేఖర్ శిష్య బృందం చే కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. మామవతు శ్రీ సరస్వతి, కులుకాగా నడవరో, అలరులు కురియగా, చక్కని తల్లికి, ఒకపరి కొకపరి, కామాక్షి స్తుతి , జయ జయ దుర్గే, పాహిమాం, శ్రియం శ్రియం శ్రియం అంశాలను వైష్ణవి, హేమ లతా, అంవిత పావని, ఈషా , నాగమణి, సహన్య, హవిషా, సాన్విక, తన్వి, వైష్ణవి, నందిక మొదలైన వారు ప్రదర్శించి మెప్పిచారు.

# హఫీజ్ పేటలో ఓట్ చొర్ గద్ది చోడ్ సిగ్నేచర్ క్యాంపెనింగ్

శేర్లింగంపల్లి కొండాపూర్ డివిజన్ అక్టోబర్ 3 శుక్రవారం( నిజం చెపుతా%శీ% న్యూస్ ) ఏఐసీసీ ఆదేశాలతో ఓట్ చోర్ విషయంలో రాష్ట్రవ్యాప్త ఆందోళనలకు పిలుపు ఇచ్చిన ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు ఈరోజు శేర్లింగంపల్లి మండలం కొండాపూర్ డివిజన్ న్యూ హఫీజ్ పేటలో ఓట్ సోర్ గది చోడ్ సిగ్నేచర్ క్యాంపెనింగ్ నిర్వహించడం జరిగింది సెప్టెంబరు 15 నుంచి అక్టోబరు నెల 15వ తేదీ వరకు నెల రోజుల పాటు గడప గడపకూ సంతకాల సేకరణ ఉద్యమాన్ని చేపట్టాలని సంతకాల కార్యక్రమాన్ని నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ నాయకుల పిలుపుమేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆల్ ఇండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ మెంబర్ మొహమ్మద్ బషీరుద్దీన్ రంగారెడ్డి జిల్లా మైనార్టీ సెల్ జనరల్ సెక్రెటరీ షేక్ ఖాజా పాషా పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మొహమ్మద్ జలీల్ కొండాపూర్



డివిజన్ జనరల్ సెక్రెటరీ, మహమ్మద్ గౌస్ ఉద్దీన్ ఏఐపిసి మెంబర్ ఆఫ్ తెలంగాణ, మహమ్మద్ సాబీర్ అహ్మద్ ఏఐపిసి మెంబర్, బి.గోపాల్ నాయక్ 104 డివిజన్ కొండాపూర్ వైస్ ప్రెసిడెంట్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# తండాలలో రాజకీయ పరిపాలన స్వస్తి పలకడం కోసమే స్థానిక సంస్థల రిజర్వేషన్ల ..

### - తేజావత్ వాసు నాయక్ లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధానకార్యదర్శి

నర్సంపేట మండలం 03అక్టోబర్ 2025(నిజం చెపుతాం న్యూస్ ):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన ఎన్నికల నోటిఫికేషన్లలో అనేక తప్పులు తడకలు ఉన్నాయి ఎందుకనగా 500 జనాభా కలిగిన తండాలను గ్రామపంచాయతీలుగా గుర్తించాలని తద్వారా తండాలలో మౌలిక సదుపాయాలు వసతులు సైడ్ డ్రైనేజీలు స్ట్రీట్ లైట్లు రోడ్లు రవాణా వైద్య విద్య అనేక రంగాలలో మౌలిక సదుపాయాలు ఉంటాయని లంబాడీలు రాజకీయంగా అభివృద్ధి చెందుతారని ఏకైక లక్ష్యంతో లంబాడి హక్కుల పోరాట సమితి మేమెంత మంది మాకంత వాటా 500 జనాభా కలిగిన తండాలను గ్రామ పంచాయతీలుగా గుర్తించాలని తద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే నిధులను తండాలలో మేమే సర్పంచులం మేమే వార్డు మెంబర్లు పరిపాలన మా చేతిలో ఉంటది అని అనేక సంవత్సరాలుగా వివిధ ప్రభుత్వాలతో కొట్లాడి తండ పంచాయతీలను సాధించుకున్నాం కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం మొన్న విడుదల చేసిన ఎన్నికల షెడ్యూల్ చూస్తే పూర్తిగా గిరిజన వ్యతిరేకంగా గిరిజనులను రాజకీయంగా భూస్థాపితం చేయడం కోసమే జరుగుతుందని భావిస్తున్నాం ఇప్పుడిప్పుడే రాజకీయంగా అడుగు ముందుకు వేస్తున్నటువంటి క్రమంలో లంబాడీలను రాజకీయంగా అనగా తొక్కాలని ఉద్దేశంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం



సవతి తల్లి ప్రేమ చూపిస్తుంది తక్షణమే ఎన్నికల షెడ్యూల్ను తండా పంచాయితీలలో ఎస్టీ రిజర్వేషన్లు తప్పనిసరిగా వచ్చే విధంగా సవరణ చేయాలని లేని పక్షంలో లంబాడి హక్కుల పోరాట సమితి తరపున భారీ ఎత్తున ఉద్యమం చేపడతాం మరియు ఎన్నికల కమిషన్ ఆఫీస్ ను ముట్టడిస్తామని హెచ్చరిస్తున్నాం తండా పంచాయతీలలో పూర్తిస్థాయిలో లంబాడి గిరిజనుల ఓట్లు ఉండంగా ఆ స్థానంలో బిసి ఎస్సి ఎలా రిజర్వేషన్ వర్తిస్తుంది ఇలా రాష్ట్రంలో అనేక తండాలలో పంచాయతీలలో మేము నష్టపోతున్నాం అందుకే బేసరత్తుగా తక్షణమే రేవంత్ రెడ్డి ప్రభుత్వం పునర్ ఆలోచన చేసి ఎన్నికల షెడ్యూల్ సవరణ చేయాలని డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో బానోతు లక్ష్మణ్ నాయక్ ధారావత్ భోజ్యా నాయాక్ తేజావత యాకూబ్ నాయక కోర్ర రాజు నాయక్. పాల్గొన్నారు

# సీపీఐ జిల్లా కార్యదర్శి షాబీర్ పాషా నుండి రక్షణ కల్పించాలి: చదలవాడ సూరి

సోమాజిగూడ, అక్టోబర్ 3(నిజం చెప్తాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సీపీఐ జిల్లా కార్యదర్శి షాబీర్ పాషా నుండి రక్షణ కల్పించాలని కొత్తగూడెం నియోజకవర్గం, కొత్తగూడెం పట్టణంలో జర్నలిస్ట్ గా పనిచేస్తున్న చదలవాడ సూరి కోరారు. గురువారం రోజు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొత్తగూడెం పట్టణంలోని బస్టాండ్ వద్ద ఏర్పడిన గుంత విషయమై 1వ తేదీన ఒక పత్రికలో వార్త రాయగా అందుకు సీపీఐ జిల్లా కార్యదర్శి షాబీర్ పాషా కొత్తగూడెం నియోజకవర్గ ఆర్సీ ఇంచార్జీ కొండ జంపన్నకు ఫోన్ చేసి సూరిని జాగ్రత్తగా ఉండమను, మా వాళ్ళకు బాగా చికాకు వస్తుంది. ఒక్కడికి, బెదిరింపుల ధోరణితో సన్మానం చేస్తామని హెచ్చరించడం చేశాడని, మమల్ని ఎందుకు రెచ్చగోడుతారని బెదిరించినాడని తెలిపారు. నన్ను బ్లాక్ మెయిలర్ అని సంబోధించడం తీవ్ర మనోవేదనకు గురిచేసిందని ఇదే విషయమై నిన్న పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందని షాబీర్ పాషా నుండి ప్రాణరక్షణ కల్పించాలని వేడుకొన్నారు.ఈ సందర్భంగా జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఎవరైనా ఎక్కడి నుండి ఎక్కడికైనా వచ్చి బ్రతకవచ్చు అని అంతే కానీ ఇక్కడ పుట్టిన బిడ్డలను ప్రశ్నిస్తూ బెదిరింపులకు పాల్పడటం సరైంది కాదన్నారు. మేము, దళిత బిడ్డల జోలికి వస్తే ఊరుకునేది లేదని, ఇప్పుడే కాదు భవిష్యత్తులో కూడా ఊరుకోబోమని తెలిపారు.




ప్రజాస్వామ్యంలో ప్రజలే అంతిమమని గుర్తుచేశారు. నాయకత్వం పేరుతో ప్రజల పైన పెత్తనం చేస్తే ప్రజలు సహించరని ప్రజాస్వామికవాదులు సహించరని, రాజకీయ పార్టీలలో కొనసాగే హక్కు ఎవరికైనా ఉన్నది అని ఆ హక్కును కాలరాస్తూ మా పార్టీలోనే ఉండాలిఇప్పుడు పోయి జలగం వెంకట్రావు తో గుంత పూడించుకోమని చెప్పు అని అనడం అధికార గర్వానికి నిదర్శనమని ఎద్దేవా చేశారు.ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతులను షాబీర్ పాషా నొక్కుతున్నాడని,అధికారం శాశ్వతం కాదు అనే నిజాన్ని షాబీర్ పాషా గమనించాలి అని తెలిపారు.నియోజకవర్గ ప్రజలు ఓటుతో ఇచ్చిన అధికారాన్ని తిరిగి అదే ఓటుతో తీసుకుంటారని, హిట్లర్ లాంటి నియంతలే కాలగర్భంలో కలిసిపోయారని గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో మొగిలిపాక మురళి, ఈసం మురళి తదితరులు పాల్గొన్నారు

# గ్రామాభివృద్ధి సాధించాలంటే బిజెపికే పట్టం కట్టాలి

### -నిధులు ఇచ్చేది కేంద్రంలో బిజెపి పార్టీ.

### -రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యాప సీతయ్య.



బయ్యారం :అక్టోబర్. 03.(నిజం చెపుతాం)మండలంలో స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి పార్టీ పోటీలో ముందు వరుసలో ఉంటుందని బిజెపి పార్టీ నరేంద్ర మోడీ నాయకత్వంలో సంక్షేమ పథకాలను ఆదరించి బిజెపి పార్టీ అభ్యర్థులను గెలిపిస్తారని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జిల్లా ప్రభారి యాప సీతయ్య అన్నారు.మండలంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో శుక్రవారం పార్టీ మండల అధ్యక్షుడు నాయిని శ్రీనివాస్ అధ్యక్షతన స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొని మాట్లాడుతూ పల్లె పల్లెకు నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరిచేందుకు ఓటర్లు ఆత్రుత పడుతున్నారని,స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి పార్టీని ఆదరించి బిజెపి అభ్యర్థులను గెలిపిస్తారని, ధీమా వ్యక్తం చేశారు.భారతదేశంలో ఉజ్వల గ్యాస్ పంపిణీ,ప్రధానమంత్రి కిసాన్ యోజన పథకం,ముద్ర లోన్లు అనేక సంక్షేమ పథకాలు కార్యక్రమాలను అమలు చేస్తుందని అన్నారు.మండలంలో 12 ఎంపీటీసీలు,ఒక జడ్పిటిసి,29 గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థులు, ఇతర వార్డు మెంబర్లను బిజెపి పార్టీ నుండి అభ్యర్థులు పోటీలో పాల్గొంటారని ప్రజల ఆదరించి,ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరిచే విధంగా గ్రామస్థాయిలో అందరూ నడుము కట్టి దేశ సమైక్యత కోసం నడుం బిగించవలసిన సమయం ఆసన్నమైందని అన్నారు. గ్రామ పంచాయతీ స్థానిక సంస్థల సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలకు కేంద్రం నిధులు మంజూరు చేయడం జరుగుతుందని రాష్ట్ర నిధులు ఒక పైసా కూడా నిధులు విడుదల చేయదని గుర్తు చేశారు.రాష్టానికి నిధులు ఇచ్చే పార్టీని ఆదరించాలని మండల ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్,నాగరాజు,ఊకె రాంమూర్తి,కోశాధికారి క్రాంతి కుమార్,రాసాల నరేష్,వన్నం రామారావు,రేఖ ఉప్పలయ్య,కురియాల చంద్రయ్య,అడపు జై,నరేష్,దిడ్డి వీరబాబు,జెర్రిపోతుల శ్రీనివాస్,గాంధీ,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన మొహద (కాండ్లీ) గ్రామస్తులు

నేరడిగొండ అక్టోబర్ 03(నిజం చెపుతాం) నేరడిగొండ మండల కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో ఆడే గజేందర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన బజార్ హత్నూర్ మండలంలోని మొహద (కాండ్లీ) గ్రామస్తులు, యువకులు వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఆడే గజేందర్ ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల గెలుపే లక్ష్యంగా, ముందుకు వెళ్ళాలని అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న పథకాలు చూసి, వారి పాలన నచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరికలు జరుగుతున్నాయని అన్నారు చేరిన వారు క్రిష్ణ, రాం సాయి, కృష్ణ,



జంగు, చందు, సిడం సోమ, గంగా ప్రసాద్, ఇస్రు, సిడం గోపాల్, పరశురాం, సిడం అర్జున్, సిడం సురేందర్, సిడం నగేష్, శ్రీను తదితరులు ఉన్నారు ఈ కార్యక్రమంలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఆడే వసంత్ రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లెపూల సత్యనారాయణ, సీనియర్ నాయకులు ఏలేటి రాజశేఖర్ రెడ్డి, పాక్స్ చైర్మన్ మందుల రమేష్,రాములు (రమేష్), కుమారి గ్రామ దూర్కి మురళి గౌడ్ , చంద్రశేఖర్,మౌలానా, యండి సద్దాం, జితేందర్ తదితరులు పాల్గొన్నారులి

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# ఎంబీబీస్ లో సీటు సాధించిన విద్యార్థినీని సన్మానించిన సాయిని ప్రసాద్ నేత!!



జన్నారం, అక్టోబర్ 03,(నిజం చెపుతాం న్యూస్) ఇటీవల నీట్ ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించి ఎంబీబీఎస్ అడ్మిషన్ సీటును సాధించిన జన్నారం మండలం కవ్వాల్ గ్రామానికి చెందిన తుడుం సుజాత రమేష్ దంపతుల కుమార్తె తుడుం సంజీవనినీ నేతకాని విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు సాయిని ప్రసాద్ నేత ఘనంగా శాలువాతో సత్కరించి మిఠాయి తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ప్రసాద్ నేత మాట్లాడుతూ కవ్వాల్ గ్రామంలోనే నేతకాని సమాజంలో మొట్టమొదటి మెడిసిన్ అడ్మిషన్ సాధించిన విద్యార్థినిగా సంజీవనినీ అభినందించారు.సాధారణ కుటుంబానికి చెందిన విద్యార్థిని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో చదువుకొని నీట్ లో ఉత్తీర్ణత సాధించడం నిజంగా హర్షించదగ్గ విషయమని ముందుగా వారి తల్లిదండ్రులకు అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని ఉత్తమ ఫలితాలు కవ్వాల్ గ్రామం నుండి సాధించాలని ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులను ఆకాంక్షించారు. పిల్లలు అద్భుత విజయాలను సాధించినప్పుడు తల్లిదండ్రులు సంతోషిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జన్నారం మండల మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు తిమ్మాపూర్ గ్రామ సర్పంచ్ జాడి గంగాధర్, నేతకాని కులసంఘ నాయకులు రామటేంకి శంకర్, సాయిని సాయికుమార్, నీలం వెంకటేష్,తుడుం శేఖర్, రాము, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# యువకుల నూతన సంప్రదాయం



లోకేశ్వరం, అక్టోబర్ 03 (నిజం చెపుతాం)లోకేశ్వరం మండల గడ్ చందా గ్రామం లో నాయకుడు బాండ్ల నరేష్ ఆధ్వర్యంలో యువకులు దసరా పండగ సందర్భంగా నూతన సాంప్రదాయం పద్ధతిలో కండువాలు కప్పుకొని అందరూ కలిసి కట్టుగా ఉంటాము అని ఎలాంటి బేధాలు లేకుండా ఒక్కటిగా ఉంటామని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో యువకులు పాల్గొన్నారు.

# కనకదుర్గ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో లక్కీడ్రా..



హుజూర్ నగర్,అక్టోబర్03,(నిజం చెపుతాం) పట్టణంలోనే ఐదో వార్డులోకనకదుర్గమ్మ ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన అమ్మవారి కి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి మండపం వద్ద ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో శుక్రవారం లక్కీ డ్రా నిర్వహించారు . ఈ సందర్భంగా మొదటి బహుమతి పిన్నేని ప్రకృతి సంపత్ ఎలక్ట్రికల్ స్కూటీ ని ,రెండో బహుమతి యరగాని సత్యనారాయణ గౌడ్ సైకిల్ ను ,మూడో బహుమతి నరసింహారావు గ్రైండర్ ను గెలుపొందారు. బహుమతులు గెలుపొందిన వారిని కమిటీ సభ్యులు శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలోయరగాని శ్రీనివాస్ గౌడ్,శెగ్యం శ్రీనివాస్,చిరుమామిళ్ళ సుధీర్,పిండిప్రోలు కోటేశ్వరరావు,యరగాని సురేష్,దుపాటి శ్రీనివాస్,గొట్టం సంజీవ రావు,వల్లపు వెంకటేశ్వర్లు,చేపూరి నర్సింహారావు,ధనాల ప్రసాద్,శెగ్యం వెంకటకృష్ణ,చేజర్ల ఆంజనేయులు, ఎరగాని ఉమా, జయమ్మ ,సోనీ, వట్టికూటి వెంకటేశ్వర్లు, పద్మ,మట్టమ్మ,హిమ బిందు,సంగాపు మాలాద్రి,గణమళ్ళ వెంకీ,తురక సతీష్,పిల్లి లక్ష్మారెడ్డి,సోమిశెట్టి సురేష్, చింతకాయల కోటయ్య ,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# అమ్మవారి దయ అందరిపై ఉండాలి



### - అమ్మవారి పూజా కార్యక్రమంలో పాల్గొన్న మాజీ సర్పంచ్ పేరం మానస-శ్రీనివాస్ దంపతులు

జన్నారం,అక్టోబర్ 03,(నిజం చెపుతాం న్యూస్)అమ్మవారి దయ అందరిపై ఉండాలని కామన్ పల్లి మాజీ సర్పంచ్ పేరం మానస-శ్రీనివాస్ దంపతులు దుర్గామాతను పూజించారు.గురువారం జన్నారం మండలంలోని కామన్ పల్లి గ్రామంలో దుర్గా మాత సన్నిధిలో పేరం మానస-శ్రీనివాస్ దంపతులు అమ్మవారికి ఘనమైన పూజలు నిర్వహించి గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండి పాడి పంటలు మంచిగా పండాలని ఆ దేవతని పూజించారు. పూజా కార్యక్రమం అనంతరం దుర్గామాత దగ్గరా లడ్డులు , పులిహోర అందించారు.ఈ కార్యక్రమంలో జునుగురు చంద్రశేఖర్,బోర్లకుంట వెంకటేష్,జునుగురు వెంకటేష్, కామెర రాజన్న,జాడి శంకరయ్య,కామెర లచ్చన్న,కామెర భానుప్రసాద్,జునుగురు గంగన్న,జునుగురు రాకేష్,దుర్గం లక్ష్మణ్,గంధం నవీన్,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దసరా ఉత్సవం...





గండిపేట్, అక్టోబర్ 3 (నిజం చెపుతాం): స్వదేశీ వస్తువులను వాడాలని, భారతీయులందరూ సంఘటితంగా ఉండాలని ఆర్ఎస్ఎస్ ప్రాంత ప్రచారక్ లింగం శ్రీధర్ పిలుపునిచ్చారు. లంగర్ హౌస్ శ్రీ రామచంద్రస్వామి దేవాలయం ముందు సంగం రామలీల మైదానం లో దసరా ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దసరా ఉత్సవాలను ఆలయ మఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ రాహుల్ దాస్ బాబా ఆధ్వర్యంలో మంగళ శాసనాలతో మొదలైన సాంస్కృతిక కార్యక్రమం కొనసాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ హిందువుల జనాభాను పెంచాలని ప్రజలకు పిలుపునిచ్చారు. పర్యావరణాన్ని రక్షించి హిందూ ధర్మంపై జరుగుతున్న దాడులను సంఘటితంగా ఎదుర్కొనాలని విజయదశమి సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్, మాజీ రాజ్యసభ సభ్యులు రాపోలు ఆనంద్ భాస్కర్, మాజీ ఎమ్మెల్సీ పొంగులేటి సుధాకర్ రెడ్డి, ఏసిపి ఏసిపి సయ్యద్ ఫయాజ్, బద్దం మహిపాల్ రెడ్డి, జాతీయ కోఆర్డినేటర్ నూనె బాలరాజు, టిఆర్ఎస్ నాయకులు జీవన్ సింగ్, మిత్ర కృష్ణ, లంగర్ హౌస్ దసరా ఉత్సవ సమితి అధ్యక్షులు అల్వాల ఇంద్రసేనారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఉప్పరి పాండు కుమార్, కోశాధికారి సుధీర్ యాదవ్ తో పాటు శేఖర్ రెడ్డి, దేవర వంశితో పాటు పెద్ద ఎత్తున స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా గాంధీ జయంతి వేడుకలు




అదిలాబాద్ అక్టోబర్ 03,(నిజం చెపుతాం) అదిలాబాద్ జిల్లాలో కేంద్రం లో గురువారం గాంధీ జయంతి ఉత్సవాలు అలాగే లాల్ బహదూర్ శాస్త్రి యొక్క జయంతిని పురస్కరించుకొని తెలుగుదేశం పార్టీ తరఫున నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం ఆదిలాబాద్ పార్లమెంట్ తెలుగు యువత అధ్యక్షులు గాలిపెల్లి నాగన్న, టౌన్ ప్రెసిడెంట్ టౌన్ ప్రెసిడెంట్ తోకల గంగమ్మ, ఆదిలాబాద్ మండల్ అధ్యక్షులు జక్కుల సుభాష్, టౌన్ ప్రధాన కార్యదర్శి అలల దత్తు, ఉపాధ్యక్షులు పెంటన్న, గుడియాత్నూర్ మండల్ అధ్యక్షులుమహేందేర్, అర్జున కౌర్, అమీద బేగం, సోనం కౌర్ లు తదితరులు పాల్గొన్నారు.

# యువత స్వయం ఉపాధిని ఎంచుకొని వ్యాపార రంగాలలో రాణించాలి



హుజూర్ నగర్ అక్టోబర్ 3 నిజం చెపుతాం న్యూస్ లక్ష్మీనారాయణ రెడ్డి యువతి యువకులు స్వయం ఉపాధి కల్పించుకొని వ్యాపార రంగాలలో రాణించి పది మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని టీపీసీసీ డివిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి హుజూర్ నగర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చక్కెర వీరారెడ్డి ,జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు అన్నారు. హుజూర్ నగర్ మండల పరిధిలోని వేపల సింగారం లో నూతనంగా ఏర్పాటుచేసిన బుజ్జమ్మ ఫిల్లింగ్ స్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని శుక్రవారం ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వారు పాల్గొని స్థానిక నాయకులతో, డీలర్ చెడపంగు జయరాజుతో కలిసి పెట్రోల్ బంకును ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ యువతి యువకులు ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వయం ఉపాధి కల్పించుకొని వారి కాళ్లపై వారు నిలబడి నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని తెలిపారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు బ్యాంకుల ద్వారా రుణాలు అందించేందుకు అవకాశం కల్పిస్తున్నారని ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలిపారు పిల్లింగ్ స్టేషన్ యాజమాన్యం నమ్మకంతో వాహనదారులకు సేవలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ ఆయిల్ సేల్స్ ఆఫీసర్ ఎం సురేష్ కుమార్, సూర్యాపేట జిల్లా ఫిల్లింగ్ స్టేషన్ల డీలర్ అసోసియేషన్ అధ్యక్షులు ఇమ్మడి రమేష్, మాజీ ఎంపీటీసీ ఆదిరెడ్డి ,ఎం గోపిరెడ్డి ,వి శేఖర్ రెడ్డి ,సింగారం మాజీ సర్పంచ్ కే జయరాజు, మౌలాలి, కే చిన్నప్ప ,ఇండియన్ ఆయిల్ సేల్స్ మేనేజర్ ఎం సురేష్ కుమార్ ,బుజ్జమ్మ ఫీలింగ్ సెంటర్ డీలర్ జయరాజు ,గుండెపంగు రమేష్ ,గంధం పాండు, కుటుంబ సభ్యులు చెడపంగు శంబయ్య ,,మాతంగి గాంధీ, ప్రసాద్, ప్రభాకర్ రావు రత్నకుమారి , వ్యాయామ ఉపాధ్యాయులు కే ప్రదీప్, బంకా వెంకటరత్నం, మాతంగి రమేష్ సురేష్, అఖిల్, భాను ప్రసాద్, పండు, భవ్య శ్రీ, సోనీ గగన్ తేజ్, నరసింహారావు స్వర్ణలత, రాణిమ్మ, పాస్టర్ ఆనందరావు పాల్గొన్నారు

# దసరా పండగ మైసమ్మ తల్లికి పూజలు



ఇచ్చోడ అక్టోబర్ 03,(నిజం చెపుతాం) మండల కేంద్రంలో అడేగామ( కే) గ్రామంలోని దసరా పండుగను మైసమ్మ తల్లి కి పసుపు, కుంకుమ పూలతో భక్తులు భక్తిశ్రద్ధలతో గురువారం పూజలు చేశారు. అదేవిధంగా డబ్బులతో మైసమ్మ కు నైవేద్యంతో అమ్మవారికి సాంప్రదాయంతో, పూజించారు. మరియు విజయదశమి రోజున జమ్మి చెట్టును పూజిస్తే శుభాలు కలుగుతాయని స్థానికులను విశ్వసిస్తారు. ఈ పూజల్లో భాగంగా పురుషులు చెట్టు కింద దీపాలు వెలిగించి, పసుపు కుంకుమలు సమర్పించారు. చిన్నపిల్లలు ,యువకులు, మహిళలు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని పండుగను ఆనందంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బర్కుంట సుభాష్, నల్లధర్మన్న, ఎర్రయ్య, గంగన్న, ఆశన్న, సాగర్, దత్తు, లక్ష్మన్న, గణేష్, సుకుమార్, నరసయ్య, దర్శనల అశోక్, అభిలాష్, అరుణ్, గంగయ్య, ఉషన్న, ధర్మన్న, ఎర్రన్న, మల్లయ్య, రాజు, శంకర్ , పోశెట్టి, ప్రశాంత్, లక్ష్మన్న, మింటు, సాయికుమార్, అజయ్, ప్రణీత్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కారు బోల్తా పడి పలువురికి గాయాలు



నేరడిగొండ అక్టోబర్ 03(నిజం చెపుతాం ) నేరడిగొండ మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ సమీపంలో ప్రమాదవశాత్తు కారు డివైడర్ కు ఢీకొని బోల్తా పడింది ఈ సంఘటనలో కారులో ప్రయాణిస్తున్న పలువురికి గాయాలయ్యాయి అటుగా వెళుతున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ వారిని గమనించి తక్షణమే అంబులెన్స్ను రప్పించి క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు రోడ్డు ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు

# ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



### - బి ఆర్ ఎస్ నాయకులు షేక్ అలీ ఆధ్వర్యంలో

హుజూర్నగర్ మండలం అక్టోబర్ 2 నిజం చెపుతాం న్యూస్ రూరల్

హుజూర్నగర్ మండలం బూరుగడ్డ గ్రామములో గాంధీ జయంతి ఘనంగా నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు షేక్ ఆలీ మాట్లాడుతూ గాంధీజీ 1869 అక్టోబర్ 2న గుజరాత్ లోని ఫోర్ బందర్ లో జన్మించినారు గాంధీజీ తన జీవితాంతం దేశ స్వేచ్ఛకి అంకితం చేసినారు సత్యగ్రహం తత్వశాస్త్రం హింస కంటే శాంతియుత ప్రతిఘటన బలమైందని ఆయన ఖాది వస్త్రాలను ధరించినాడు స్వతంత్రం కోసం భారతీయులను ఏకతాటిపైకి తీసుకువచ్చి సహాయ నిరాకరణ దండి మార్చి వంటి ఉద్యమాలను ప్రారంభించినాడు సత్యం అహింస సమానత్వం మరియు ఐక్యత ఇప్పటికీ మార్గ నిర్దేశం చేస్తాయి అని అన్నారు ఈ కార్యక్రమంలో గువ్వల వీరయ్య మాడుగుల పరుశురాం సురభి కుషాల్ యరగాని పూర్ణ కాసాని గోపాలం రాములు వెంకటేశ్వర్లు గురుస్వామి రాములు వెంకటేష్ శివ శంబయ్య సైదులు సతీష్ నాగరాజు వెంకన్న గ్రామ ప్రజలు సంఖ్యలో పాల్గొన్నారు

# వేపల సింగారంలో దుర్గాదేవి నవరాత్రులు వేడుకలు



### - మాజీ సర్పంచ్ ఎంపీటీసీ ముడెం రాధాగోపరెడ్డి

హుజూర్నగర్ మండలం అక్టోబర్ 2 నిజం చెపుతాం న్యూస్ రూరల్ హుజూర్నగర్ మండలం వేపల సింగారం గ్రామంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయము నందు దుర్గా దేవి నవరాత్రులు ఎంత ఘనంగా నిర్వహించడం జరిగినది తొమ్మిది రోజులు అమ్మవారు రోజుకొక అవతారంతో దుర్గాదేవి పూజలందు కోవడం జరిగినది చెడిపై మంచి గెలవటమే ఈ విజయదశమి విజయదశమి రోజు ప్రజలందరూ సుఖసంతోషాలతో పాడిపంటలతో వర్ధిల్లాలని జమ్మి చెట్టుకు పూజ చేసి దుర్గాదేవి విగ్రహం భారీ ఊరేగింపుతో నిమర్జనం కార్యక్రమం నిర్వహించినారు ఈ కార్యక్రమంలో తొమ్మిది రోజులు సహకరించిన దాతలకు కమిటీ సభ్యులు వాళ్లకి చిరు సత్కారం చేయడం జరిగినది ఈ కార్యక్రమాన్ని శ్రీ వెంకటేశ్వర దేవాలయ కమిటీ వాళ్ల ద్వారా నిర్వహించినారు ఇట్టి కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎంపీటీసీ ముడెం రాధాగోపరెడ్డి దేవాలయ కమిటీ చైర్మన్ కదిరి వెంకటరెడ్డి వైస్ చైర్మన్ రెక్కల చిన్న వెంకటరెడ్డి అన్నెం వెంకటరెడ్డి మాజీ వైస్ సర్పంచ్ కర్ణ సావిత్రి వీరారెడ్డి కదర వీరారెడ్డి నంది రెడ్డి సీతారామరెడ్డి సార్ రెడ్డి వెంకట్ రెడ్డి మద్దనాల వెంకటేశ్వర్లు కదిరి నాగిరెడ్డి కర్ణ అచ్చిరెడ్డి మరియు భక్తులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పై పత్రికా ప్రకటన

– పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్

హుజూర్నగర్ మండలం సెప్టెంబర్ 2 నిజం చెపుతాం న్యూస్ రూరల్ హుజూర్నగర్ మండలం వేపల సింగారం గ్రామ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కు కేవైసీ చేయించుకోవాల్సిందిగా కేంద్ర ప్రభుత్వం సూచించడం జరిగింది ఇట్టి కేవైసీ చేసుకున్న వారికి మాత్రమే ఉపాధి హామీ పథకంలో పని చేయడం జరుగుతుంది. ప్రతి ఒక్క గ్రామీణ ఉపాధి హామీ పథకం ఉన్న ప్రతి ఒక్కరూ కేవైసీ చేసుకోవలసిందిగా కోరడం జరిగింది కావున రేపు 4/ 10/ 2025 నుండి5/10/2025 వరకు అనగా శనివారం ఆదివారం మన యొక్క గ్రామపంచాయతీ దగ్గరకు మీ యొక్క ఆధార్ కార్డు మరియు ఉపాధి హామీ కార్డు( కరువు పని పెద్ద బుక్కు) తీసుకుని వచ్చి కేవైసీ చేయించుకోగలరని మనవి

# విదేశీ వద్దు స్వదేశీ ముద్దు...

గండిపేట్, అక్టోబర్ 3 (నిజం చెపుతాం): గాంధీ జయంతి పురస్కరించుకొని లంగర్ హౌస్ బాపు ఘాట్ లో బాపూజీ రక్ష విగ్రహాల పంపిణీకి గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ శ్రీకారం చుట్టారు.గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ వైస్ చైర్మన్ యానాల ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో బాపు ఘాట్లో గాంధీ విగ్రహాల ప్రదర్శించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన గున్న రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.... బ్రిటిష్ వారి పై పోరాడి స్వాతంత్రం తెచ్చుకున్నామే కానీ, విదేశీ విద్యను స్వదేశంలో అభ్యసిస్తూ, విదేశీ దుస్తులు విదేశీ వస్తువులు కొనడం బాధాకరమన్నారు. ఇలా మన సంపదని వాళ్ళ చేతిలో పెడుతుంటే ఇంకా మనకు స్వాతంత్రం ఎందుకని ఆగ్రహం వ్యక్తం చేశారు. గాంధీ చూపిన సత్యం అహింస, విషయాల్లో చర్చలు జరిగితేనే వాటి ఆచరణ సాధ్యమవుతుందని అన్నారు. ప్రతి కార్యాలయంలోని అధికారి టేబుల్ పైన, పాఠశాలల్లో గాంధీ



విగ్రహాన్ని ముంచేలా లక్ష విగ్రహాలు పంపిణీ చేయనున్నామన్నారు. ఇందులో భాగంగా జిల్లా కలెక్టర్ హరిచందనకు మొదటి విగ్రహాన్ని అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వి హనుమంతరావు, కే. చంటిబాబు, పరమానందం తదితరులు పాల్గొన్నారు.

# విజయదశమి దసరా సంబరా లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మల్లికార్జున

కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం నిజం న్యూస్ అక్టోబర్ 03నిజాంసాగర్ మండల కేంద్రంలో గురువారం రోజున బంజపల్లి గ్రామ విలేజ్ లో దసరా సంబరాలు ఘనంగా చేసుకున్నారు మరియు ఈ సంబరాల్లో పాల్గొన్న ప్రజా నాయకుడు ఎల్లప్పుడు ప్రజల గుండెల్లో నిలిచే నాయకుడు ప్రజల మనసును దోచుకున్న నాయకుడు ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలబడి ప్రజలకు ఏ కష్టం వచ్చినా నాకు వివరించగలరని చెప్పిన నాయకుడు అందరితో అలైబలై తీసుకొని దసరా సంబరాలు ఘనంగా ఉత్సాహంగా చేసుకోవడం మన సాంప్రదాయమని చెప్పారు నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్



# రామంతపూర్ లో ఘనంగా విజయదశమి ఉత్సవాలు

**- దసరా ఉత్సవ కమిటీ అధ్యక్షుడు దసరా ఉత్సవ కమిటీ అధ్యక్షుడు జగన్ యాదవ్**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ అక్టోబర్ 3 (నిజం చెబుతాం)రామంతపూర్ లో ఘనంగా దసరా ఉత్సవలు దసరా ఉత్సవ కమిటీ అధ్యక్షుడు వల్లపు జగన్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడ్డాయి ఈ కార్యక్రమానికి



ముఖ్యఅతిథిగా అధ్యక్షుడు వల్లపు జగన్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడ్డాయి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ ఆశేష జనహాయాని ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ చెడుపై మంచి సాధించే రామంతపూర్ ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు

# చిల్కానగర్ ఘనంగా దసరా ఉత్సవాలు



**- దసర ఉత్సవ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు గోనె శ్రీకాంత్ ఆధ్వర్యంలో రావణ దహన కాండ జమ్మి పూజ**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 3 ( నిజం చెబుతాం) చిల్కానగర్ దసరా ఉత్సవ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు గోనె శ్రీకాంత్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా దసరా సంబరాలు జరిపారు. చిల్కానగర్ చౌరస్తాలో రావణ సంహారం మేళా నిర్వహించారు.గోనె శ్రీకాంత్ మాట్లాడుతూ దసరా ఉత్సవ సమితి స్థాపించి పది సంవత్సరాలు పూర్తి అవుతుందిని అందరికీ దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి సంవత్సరం పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేస్తున్నా ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. భారీ సంఖ్యలో పాల్గొన్నా ప్రజలు శ్రీరాముడి ఊరేగింపు, జమ్మి పూజ, ఆడపడుచుల ఆటపాటల మధ్యలో రంగు రంగుల బాణాసంచా వెలుగులతో ఎంతో ఘనంగా దసరా ఉత్సవాలు జరిగాయి. కార్యక్రమాన్నికి ముఖ్య అతిథిగా చిల్కానగర్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ గోనె శైలజ పాల్గొన్ని చిల్కానగర్ డివిజన్ ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేసి రావణ సంహారం చేశారు. కార్యకమం ఆసాంతం చూపరులను కన్నుతిపకుండా నడిచింది. చిల్కానగర్ వివేకానంద చౌరస్తా మొత్తం జనసంద్రంగా మారింది. స్థానిక పెద్దలు, యువకులు మాట్లాడుతూ గోనె శ్రీకాంత్ ప్రతి సంవత్సరం దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తూ



ప్రజలందరినీ ఒకచోట చేసి అందరం కలిసికట్టుగా సంఘటితంగా ఉండాలని ఉత్సవాల ప్రాముఖ్యతను మన సంస్కృతికి, సాంప్రదాయాలను ఉట్టిపడేలా ధర్మం యొక్క గొప్పతనం గురించి గోనె శ్రీకాంత్ తెలియజేస్తున్నారని ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ...ప్రజాసమస్యలపై పోరాడుతూ తన వంతుగా పేద ప్రజలకు అండగా సహాసహాకారాలు అందిస్తూ.. ఎల్లప్పుడూ ప్రజల మధ్యలో ఉంటూ చిల్కానగర్ అభివృద్ధి కోసం ప్రజల పక్షాన గోనె శ్రీకాంత్ పోరాడుతున్నారని అన్నారు ఈకార్యక్రమంలో గ్రామ పెద్దలు గోనె అంజయ్య ముదిరాజ్, బూరుగుల రమేష్ గౌడ్, దాసరి కృష్ణ, అంబటి జగదీష్ ముదిరాజ్, కొంపల్లి బాలరాజు ముదిరాజ్ , గంగిరెడ్డి గోపాల్ రెడ్డి, ముక్కాలు రామకృష్ణ, చాతరాసి సిద్ధిరాజు, ఆడెపు అంజయ్య, కొంపల్లి రవీందర్, దాసరి సిద్ధయ్య, జిన్నా లక్ష్మి నారాయణ, పైడిపాల సాయిలు, రామచంద్రర్, పారుపాటి రాంరెడ్డి, కావాలి నర్సింహ్మ, గుర్రాల మల్లేష్, బొమ్మ రమేష్, సిక్కరి కృష్ణ ముదిరాజ్, అశోక్ చారి, తన్నీరు కొండల్ రావు, కంచర్ల అరవింద్ రెడ్డి, సంఘీ స్వామి యాదవ్, ఎక్కలదేవి నర్సింహ్మలు, గుర్రాల భీమ్మయ్య, తౌటి కృష్ణ ముదిరాజ్, కుమ్మరి దశరథ, శ్రీనివాస్ యాదవ్, కేశవులు, నలవేలి రఘు(శేఖర్), చెక్క శ్రీను, మహేందర్, రాజు, జైదు రమేష్ మాధవేని మమత, దొంతి ప్రభావతి పాల్గొన్నారు.దసరా ఉత్సవ సమితి సభ్యులు మడిపడిగే శ్రీనివాస్, దప్పు దత్తసాయి, వేంకటేష్ యాదవ్, దివిటి రామరాజ్, కొట్టం ఉపేందర్ రెడ్డి, జి.పరశురామ్, ఇంద్రరాల రమేష్, ఆకుల రుషికేశ్, సునీల్ నాయక్, పెరుమాళ్ శివ కుమార్, శివనందు (%ాఅశీఅ%), తమ్మల సాయి, రాచకొండ శివకుమార్, శ్రీకాంత్ చారి, సబ్బని సత్యనారాయణ, జేమ్స్, సాధు గౌడ్, ఆడెపు భాను, దండు నవీన్, సుమన్ నాయక్, చల్లా నివాస్, బాలు ముదిరాజ్, దప్పు కిరణ్, చిన్నబోయిన అనిల్, చింతపండు సురేష్, శ్రీపాల్ పటేల్, బూడిద సదనంద్ గౌడ్, సబినయ్ యాదవ్, అభినయ్, నిఖిల్, సంతోష్, ఆర్ఎస్ రాజు, జైదు అక్కు, రాజేష్, సురేష్ మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి దామోదర్ రెడ్డి పార్థివ దేహానికి నివాళు అర్పించిన సీఎం

**- సీఎం రేవంత్ రెడ్డిగారి తో కలిసి నివాళు లర్పించిన పరమేశ్వర్ రెడ్డి**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్అక్టోబర్ 3 (నిజం చెబుతాం)మాజీ మంత్రి దామోదర్ రెడ్డి పార్థివ దేహానికి శుక్రవారం పలువురు ప్రముఖులు నివాళి అర్పించారు సీఎం రేవంత్ రెడ్డి తో కలిసి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి నివాళి అర్పించారు అనంతరం దామోదర్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.



# ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన అన్న బాలకృష్ణ

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 3 (నిజం చెబుతాం)ఉప్పల్ నియోజకవర్గం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని కలిసి విజయదశమి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉప్పల్ డివిజన్ బిఆర్ఎస్ నాయకులు కాయల చందు రావుల నవీన్ గౌడ్ సిద్దయ్య రోశయ్య మేడిపల్లి నవీన్ చారి మధు తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా శ్రీ కనకదుర్గ అమ్మవారి ఊరేగింపు..

చర్ల అక్టోబర్ 3 (నిజం చెపుతాం) మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం సమీప గుట్టపై చిన్న ఇంద్ర కీలాద్రి ఆలయంలో విజయదశమి సందర్భంగా పది రోజులు శ్రీ కనకదుర్గ అమ్మవారి కి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి 10వ రోజు భక్తులకు మహిషాసుర మర్దిని దేవి అలంకారంతోఘనంగా అమ్మవారిని భక్తులకు దర్శనమిస్తూ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మేళ తాళాల నృత్యాల నడుమ



అమ్మవారిని ఘనంగా అమ్మవ అమ్మవారిని ఊరేగించారు భక్తులు అమ్మవారికి కానుకలు ప్రసాదాలు ఫలహారాలు అందజేశారు ముందుగా ఆలయావరణలో అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు వివిధ గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు ఎలాంటి ఆటంకాలు జరగకుండా ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు చేపట్టారు చేపట్టారు.

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు కేంద్రీయ విద్యాలయం ఎంపీ రఘురామరెడ్డి కృషితో మంజూరు

అక్టోబర్ 3 నిజం చెపుతాం న్యూస్ వైరా ప్రతినిధి పూర్తిగా ఏజెన్సీ ప్రాంతమైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు ఆవశ్యకత ఎంతో ఉందని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి పార్లమెంట్ లో చర్చించి, మంజూరు చేయాల్సిందిగా గతంలో కేంద్ర ప్రభుత్వానికి పలుమార్లు విజ్ఞప్తి చేయడంతో తాజాగా కేంద్రం స్పందించి మంజూరు చేసింది కొత్తగా తెలంగాణ రాష్ట్రానికి నాలుగు కేటాయించగా అందులో ఒకటి భద్రాద్రి జిల్లాకు దక్కింది పార్లమెంట్ వర్షాకాల సమావేశాలప్పుడు ఆదివాసీ బిడ్డల విద్యాభివృద్ధి కోసం కేంద్రం చొరవ చూపాల్సిన అవసరం ఉందని ఈ మేరకు ముందుకు రావాలని కోరగా చేసిన అభ్యర్థనలు ఫలించాయి ఎంపీ రఘురాంరెడ్డి చూపిన చొరవ, ప్రత్యేక శ్రద్ధతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు కేంద్రీయ విద్యాలయం మంజూరవడం



పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు పార్టీ కార్యకర్తలు ఆదివాసీ నేతలు పలువురు హర్షం వ్యక్తం చేస్తూ ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు.

# అంబులెన్స్‌లోనే తల్లికి జంట ఆడబిడ్డలు పుట్టిన అరుదైన సంఘటన





**- సమయస్ఫూర్తితో స్పందించిన 108 సిబ్బంది వీరోచిత సేవ**

**- ఈఎంటి నవీన్ చాకచక్యంతో, పైలట్ సతీష్ సహకారంతో సురక్షిత ప్రసవం**

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి నిజం న్యూస్ అక్టోబర్ 3నర్సింహులగూడ గ్రామానికి చెందిన 20ఏళ్ల గర్భిణి మహేశ్వరి (భర్త మనోజ్)కి అకస్మాత్తుగా ప్రసవ వేదనలు రావడంతో కుటుంబ సభ్యులు అత్యవసరంగా 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. వెంటనే కేసముద్రం నుంచి అంబులెన్స్ ఘటనాస్థలానికి చేరుకుంది. ఈఎంటీ ఆర్.నవీన్, పైలట్ బి.సతీష్ చాకచక్యంగా వ్యవహరించి తల్లిని ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే పరిస్థితి అత్యవసరంగా మారడంతో అంబులెన్స్‌లోపలే విజయవంతంగా డెలివరీ జరిపారు.ఉదయం 10:00 గంటలకు మహేశ్వరి ఆరోగ్యంగా జంట ఆడబిడ్డలకు జన్మనిచ్చింది. పుట్టగానే ఏడవడంతో ఇద్దరు శిశువులు సురక్షితంగా ఉన్నారని ఈఎంటి నవీన్ తెలిపారు. తల్లి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, శిశువుల అపగర్ స్కోర్ 10/10గా నమోదైందని ఆయన పేర్కొన్నారు. జంట ఆడపిల్లలకు సక్షన్, వార్మ్‌కేర్, బేబీకేర్ అందించారు.అంబులెన్స్ సిబ్బంది తల్లి, శిశువులకు డెలివరీ కిట్ ఉపయోగించి సురక్షిత ప్రసవం నిర్వహించగా, వైటల్స్‌ను నిరంతరం పరిశీలిస్తూ అవసరమైన ప్రీ–హాస్పిటల్ కేర్ అందించారు. అనంతరం వారిని మహబూబాబాద్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, డాక్టర్ మౌనిక పర్యవేక్షణలో చేర్పించారు.ఈ విజయవంతమైన సేవలో కీలక పాత్ర పోషించిన ఈఎంటీ నవీన్, పైలట్ సతీష్‌లను కుటుంబ సభ్యులు, హాస్పిటల్ సిబ్బంది హృదయపూర్వకంగా అభినందించారు.

# నర్సింగ్ రావు పల్లి లో జంబి చెట్టుకు పూజలు చేసిన గ్రామ పెద్దలు

కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం నిజం న్యూస్ 03నిజాంసాగర్ మండలం లో నర్సింగ్ రావు పల్లి గ్రామంలో తెలంగాణ సాంప్రదాయ పద్ధతిలో జమ్మి చెట్టుకు గ్రామ పెద్దలు అయినట్టి చిన్న మోహన్ రెడ్డి అజయ్ రెడ్డి వీరు గ్రామ పెద్దలుగా ఏటా జమ్మి చెట్టుకు పూజ చేసి పువ్వులతో వక్షంతలు వేసి జమ్మి చెట్టుకు జంబి ఆకులు కోయడం జరిగింది మరియు ఈ ఉత్సాహంలో ఈ గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు అందరూ గ్రామ ప్రజలు జమ్మి చెట్టుకు అక్షంతలు వేసి భక్తిశ్రద్ధలతో పూజ చేయడం మన తెలంగాణ సాంప్రదాయ మని గ్రామస్తులు అదే జమ్మి చెట్టుకు ఉన్న వా కు ను బంగారం గా భావించి ఒకరినొకరు తీసుకుంటూ



అలైబలై చేసుకోవడం గ్రామస్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు

## వనపర్తి రాజావారితో ఎమ్మెల్యే ప్రత్యేక సమావేశం



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 03 (నిజం చెపుతాం)వనపర్తి రాజావారు శ్రీ రాజా కృష్ణదేవరావు తో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి గురువారం ప్రత్యేకంగా సమావేశం అయ్యారు.ఈ సందర్భంగా ఆయన రాజావారికి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం వనపర్తి సంస్థానాధిషుల కాలం నుంచి నేటి వరకు ఉన్న పలు అభివృద్ధి అంశాలపై వారు చర్చించుకున్నారు.అనంతరం రాజావారు ఏర్పాటు చేసిన తేనేటి విందులో ఎమ్మెల్యే పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకు కస్టమర్లకు గుడ్ న్యూస్.. రేపటి నుంచి అదే రోజు చెక్ క్లియరెన్స్

**- హెచ్‌డీఎఫ్‌సీ, ఐసీఐసీఐ బ్యాంకుల్లో రేపటి నుంచే అమలు**
**- కొన్ని గంటల్లోనే ఖాతాలోకి డబ్బుల జమ**
**- భద్రత కోసం పాజిటివ్ పే సిస్టమ్ వాడకం తప్పనిసరి**
**- రూ.50 వేలు దాటిన చెక్కులకు ముందుగానే వివరాలు ఇవ్వాలని వెల్లడి**
**- ఖాతాలో సరిపడా బ్యాలెన్స్ ఉంచుకోవాలని బ్యాంకుల సూచన**

బ్యాంకు కస్టమర్లకు ఇది శుభవార్త. చెక్కుల క్లియరెన్స్ కోసం ఇకపై రోజుల తరబడి వేచి చూడాల్సిన అవసరం లేదు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) తీసుకొచ్చిన కొత్త నిబంధనల ప్రకారం, రేపటి (అక్టోబర్ 4) నుంచి 'అదే రోజు చెక్ క్లియరెన్స్' విధానం అమల్లోకి రానుంది. దేశంలోని ప్రముఖ ప్రైవేట్ బ్యాంకులైన హెచ్‌డీఎఫ్‌సీ, ఐసీఐసీఐ సహా పలు బ్యాంకులు ఈ కొత్త విధానాన్ని ప్రారంభించనున్నట్లు ప్రకటించాయి.ఈ నూతన విధానం వల్ల, కస్టమర్లు తమ ఖాతాలో జమ చేసిన చెక్కులు కేవలం కొన్ని గంటల్లోనే క్లియర్ అవుతాయి. చెల్లింపుల ప్రక్రియను మరింత వేగంగా, సురక్షితంగా మార్చేందుకు ఆర్‌బీఐ ఈ మార్పులు తీసుకొచ్చింది. ఈ నేపథ్యంలో, చెక్కులు బౌన్స్ కాకుండా ఉండేందుకు ఖాతాదారులు తమ అకౌంట్లలో సరిపడా నగదు నిల్వలు ఉంచుకోవాలని బ్యాంకులు సూచిస్తున్నాయి. అలాగే చెక్కులపై వివరాలను తప్పులు లేకుండా స్పష్టంగా నింపాలని కోరుతున్నాయి.చెక్కుల భద్రతను పెంచేందుకు 'పాజిటివ్ పే సిస్టమ్'ను తప్పనిసరిగా ఉపయోగించాలని బ్యాంకులు స్పష్టం చేశాయి. దీని ప్రకారం, రూ.50,000 కంటే ఎక్కువ విలువైన చెక్కులను బ్యాంకులో జమ చేయడానికి కనీసం 24 గంటల ముందు ఖాతాదారులు కొన్ని కీలక వివరాలను బ్యాంకుకు అందించాలి. అకౌంట్ నంబర్, చెక్ నంబర్, తేదీ, చెక్ మొత్తం, లబ్ధిదారుడి పేరు వంటి వివరాలను బ్యాంకుకు తెలియజేయాలి. ఈ వివరాలను రీజనల్ ఆఫీసులకు కేటాయించిన ఈ-మెయిల్ ఐడీలకు పంపించాల్సి ఉంటుంది.బ్యాంకులో చెక్కును సమర్పించినప్పుడు, ముందుగా అందించిన వివరాలతో సరిపోల్చి చూస్తారు. అన్నీ సక్రమంగా ఉంటేనే చెక్కును క్లియర్ చేస్తారు. వివరాలు సరిపోలకపోతే ఆ చెక్కును తిరస్కరిస్తారు. రూ.5 లక్షలు దాటిన చెక్కులకు పాజిటివ్ పే విధానం తప్పనిసరి అని ఆర్‌బీఐ ఇప్పటికే ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుతం చెక్కుల క్లియరెన్స్ కోసం బ్యాంకులు చెక్ ట్రంకేషన్ సిస్టమ్ (సీటీఎస్)ను వాడుతున్నాయి. దీనివల్ల ఏటీఎం లేదా డ్రాప్ బాక్సుల్లో వేసిన చెక్కులు క్లియర్ కావడానికి కనీసం రెండు రోజులు పడుతోంది. కొత్త విధానంతో ఈ జాప్యం పూర్తిగా తొలగిపోనుంది.

## ఉప్పల్ లో అంబరాన్ని అంటిన దసరా సంబరాలు



**- పల్లె వాతావరణం ఉట్టిపడేలా దసరా ఉత్సవాలు**
**- భారీగా తరలివచ్చిన పట్టణ ప్రజలు**
**- పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరైన టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 3 (నిజం చెపుతాం)ఉప్పల్ మున్సిపల్ స్టేడియంలో దసరా ఉత్సవ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మందుముల పరమేశ్వర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్మ మహేష్ గౌడ్ కార్పొరేటర్లు మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి భూపతి రెడ్డి నర్సిరెడ్డి తదితరులు విచ్చేశారు ఈ సందర్భంగా జమ్మి పూజ రావణ దహనం తదితర కార్యక్రమాలు అతిథుల చేతుల మీదుగా ఘనంగా నిర్వహించారు కార్యక్రమంలో ఉప్పల్ పట్టణ పెద్దలు, ప్రముఖులు దుబ్బ నరసింహారెడ్డి కందికంటి అశోక్ కుమార్ గౌడ్ సల్ల రాజిరెడ్డి, పాశికంటి నాగరాజు, బజార్ జగన్నాథ్ గౌడ్ బాకారం లక్ష్మణ్ గారు, బోపనపల్లి సుధాకర్ రెడ్డి చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి తెల్కల మోహన్ రెడ్డి ఈగ అంజయ్య బొమ్మగోని దాస్ గౌడ్ లింగంపల్లి రామకృష్ణ బజారు రామరాజ్ గౌడ్ బజారు పాండు పూజాల ప్రభాకర్ మేకల రామకృష్ణ రెడ్డి బూసం రఘునాథ్ రెడ్డి,ఈగ సంతోష్ ముదిరాజ్ సల్ల ప్రభాకర్ రెడ్డి,ఆగం రెడ్డి,గౌరిగ ఐలయ్య దేవి రెడ్డి మంద మురళి కృష్ణ రెడ్డి,గౌరిగే నాగేష్, వర్కల మదన్, సుంకు శేఖర్ రెడ్డి, మరియు ఉత్సవ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తి సంస్థానాదిషులు రాజా కృష్ణదేవ రావుకి కుడి భుజంగా

# జయారెడ్డి కుటుంబం







**- నాన్నగారి ఆశయాలను కొనసాగిస్తున్న మల్లికార్జున్ రెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 03 (నిజం చెపుతాం)వనపర్తి జిల్లా కేంద్రానికి చెందిన వనపర్తి సంస్థనాధీశులు రాజా రామేశ్వర రావు గారు ప్రతి సంవత్సరం జమ్మి పండుగకు వనపర్తికి వచ్చిన సందర్భంగా మా నాన్నగారైన జయా రెడ్డి గారు రాజా రామేశ్వరరావు గారికి కుడి భుజంగా తాతల కాలం నాటి నుండి ఎప్పుడు జమ్మి పండుగ వచ్చినా రామేశ్వరరావు గారి వెంట నడిచే కుటుంబం మాది. మా నాన్నగారి ఆశయాలను పాటిస్తూ ఇప్పుడు ప్రతి సంవత్సరం రాజారామేశ్వరావు మరియు వారి కుమారుడైన ఆరుద్ర రావు వెంట మేము అన్నదమ్ములం అయినటువంటి యుగంధర్ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, నరసింహారెడ్డి,బొజ్జి రెడ్డి, సూర్య రెడ్డి, జయంత్ కుమార్ రెడ్డి, మేమందరం ప్రతి సంవత్సరం జమ్మి పండుగకు రామేశ్వరరావు గారి వెంట మేము ప్రతి దసరా పండుగకు వెన్నంటి ఉంటాం.. రాబోయే రోజుల్లో కూడా ఇలాగే మా నాన్నగారి ఆశయాలనుకుల సాగిస్తాం.. వనపర్తి జిల్లా ప్రజలందరికీ దసరా పండుగ శుభాకాంక్షలు..

# అవినీతి రహిత సమాజాన్ని నిర్మిద్దాం..





**- వనపర్తి శాసనసభ్యులు మేఘారెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 03 (నిజం చెపుతాం)మోహన్ దాస్ కరంచంద్ గాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేస్తూ సత్యాన్ని పాటిస్తూ అవినీతి రహిత సమాజాన్ని నిర్మించేందుకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.గాంధీ జయంతి సందర్భంగా వనపర్తి పట్టణం గాంధీ చౌక్ లోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మహాత్ముడి ఆశయ సాధన కోసం కృషి చేయాలని సూచించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మేఘారెడ్డి





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 03 (నిజం చెపుతాం)వనపర్తి సంస్థ రాజా కృష్ణ దేవరావు గారి కొడుకు ఆరుద్ర రాజాతో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి కలిసి వనపర్తి నియోజకవర్గ ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.రాజాకృష్ణ దేవరావు భవనం నుంచి జమ్మి చెట్టు వరకు ఊరేగింపుగా బయలుదేరి జమ్మి చెట్టుకు దగ్గరకు చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి వనపర్తి నియోజకవర్గ ప్రజలు రైతులు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని మొక్కుకోవడం జరిగింది వనపర్తి పట్టణ ప్రజలు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి కి జమ్మి పెట్టి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వనపర్తి పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సోదరభావాన్ని పెంపొందించే సాంస్కృతిక ఉత్సవం 'అలయ్ బలయ్'

న్యూఢిల్లీ: అలయ్ బలయ్ కార్యక్రమంపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శుక్రవారం నాడు ఒక ప్రకటన చేశారు. తెలంగాణ ప్రజలకు రాష్ట్రపతి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. అలయ్ బలయ్ ఉత్సాహంగా జరుపుకుంటారని తెలిసి సంతోషించానని రాష్ట్రపతి పేర్కొన్నారు. తెలంగాణ సంస్కృతిని చాటి చెప్పేందుకు బండారు దత్తాత్రేయ(ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారని కొనియాడారు. సోదరభావాన్ని పెంపొందించే వార్షిక సాంస్కృతిక ఉత్సవమిదని రాష్ట్రపతి పేర్కొన్నారు. అలయ్ బలయ్ సంప్రదాయ వంటకాలు, జానపద కళలు ఆకర్షిస్తాయని వెల్లడించారు.అలయ్ బలయ్) ఘనంగా జరగాలని కోరుకుంటాన్నానని రాష్ట్రపతి ముర్ము తెలిపారు. కాగా, బండారు దత్తాత్రేయ ఆధ్వర్యంలో నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో అలయ్ బలయ్ కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. దత్తాత్రేయ ఏటా దసరా మర్నాడు ఆలయ్ బలయ్ నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. పలు రాష్ట్రాల సీఎంలు, కేంద్రమంత్రులు, మంత్రులు, వివిధ పార్టీల నేతలు అలయ్ బలయ్ కు హాజరుకానున్నారు. రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలు, ఆహార అలవాట్లు చాటిచెప్పేలా అలయ్ బలయ్ కార్యక్రమం కొనసాగనుంది. ఈ కార్యక్రమానికి తగినట్లు బండారు దత్తాత్రేయ కుమార్తె విజయలక్ష్మి అన్ని ఏర్పాట్లు చేశారు. ఉద్యమ సమయంలో రాజకీయ నాయకుల మధ్య ఐక్యత కోసం దత్తన్న ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

